# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 03 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 61/ పేజీలు : 8 / వెల : రూ.5/-






ఇంటర్ విద్యార్థులకు గుడ్ న్యూస్..

ప్రకాశం జిల్లాలో సీబీజీ ప్లాంట్‌కు శంకుస్థాపన..

## సంతోషంగా ఉంది

- పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు,
- ఆవిష్కరణలకు ప్రధాన గమ్యస్థానంగా మారుస్తూనే ఉన్నాయి
- ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు
- ఇది బయో ఇంధన రంగానికి ఒక ముఖ్యమైన ముందడుగు
- రాబోయే 5 సంవత్సరాల్లో రిలయన్స్ 500 సీబీజీ ప్లాంట్‌లను స్థాపించి,
- బంజరు భూమిని ఆకుపచ్చ ఎరువులతో ఉత్పాదక వ్యవసాయ భూమిగా మారుస్తుంది
- ఈ ప్రాజెక్టు 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది
- ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుంది : సీఎం చంద్రబాబు



**అమరావతి:** పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, ఆవిష్కరణలకు ప్రధాన గమ్యస్థానంగా మారుస్తూనే ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్(సీబీజీ)కు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇది బయో ఇంధన రంగానికి ఒక ముఖ్యమైన ముందడుగన్నారు. రాబోయే 5 సంవత్సరాల్లో రిలయన్స్ 500 సీబీజీ ప్లాంట్‌లను స్థాపించి, బంజరు భూమిని ఆకుపచ్చ ఎరువులతో ఉత్పాదక వ్యవసాయ భూమిగా మారుస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు 2.5 లక్షల మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందన్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ యువతకు పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు.

ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన

## నాగబాబు..

2



ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నందుకు...

# గర్వంగా ఉంది

'యువగళం' పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను నేరుగా చూశా..

గత ఐదేళ్లూ రాష్ట్రంలో విధ్వంస పాలన కొనసాగింది

- రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్(సీబీజీ)కు లోకేశ్ శంకుస్థాపన
- "ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే గుర్తొచ్చేది ప్రేమ, పౌరుషం
- ఈ జిల్లాకు సీఎం చంద్రబాబు, తెదేపా అంటే చాలా గౌరవముంది
- 2019లో ఎదురుగాలి ఉన్నా ఇక్కడి నుంచి నలుగురిని తెదేపా ఎమ్మెల్యేలుగా గెలిపించారు
- ఈ జిల్లాలో యువగళం పాదయాత్ర ప్రభంజనంలా సాగింది
- ఉమ్మడి ప్రకాశం జిల్లాకు గత ప్రభుత్వం ఏమీ చేయకపోగా వాటాలు ఇవ్వలేదని ఉన్న సంస్థలను తరిమేసింది
- వైకాపా హయాంలో తీసుకొచ్చిన ఒక్క కంపెనీ పేరైనా చెప్పాలని డిమాండ్ చేస్తున్నా..
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రూ.8లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి
- ఈ ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నది ప్రభుత్వం ఆలోచన : మంత్రి నారా లోకేశ్



**పీసీ పల్లి:** 'యువగళం' పాదయాత్ర సమయంలో ప్రజల కష్టాలను నేరుగా చూశానని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. గత ఐదేళ్లూ రాష్ట్రంలో విధ్వంస పాలన కొనసాగిందని చెప్పారు. ప్రకాశం జిల్లా పీసీ పల్లి మండలం దివాకరపల్లి సమీపంలో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్(సీబీజీ)కు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే గుర్తొచ్చేది ప్రేమ, పౌరుషం. ఈ జిల్లాకు సీఎం చంద్రబాబు, తెదేపా అంటే చాలా గౌరవముంది. 2019లో ఎదురుగాలి ఉన్నా ఇక్కడి నుంచి నలుగురిని తెదేపా ఎమ్మెల్యేలుగా గెలిపించారు. 2024 ఎన్నికల్లో 10 సీట్లలో విజయం అందించారు. ఈ జిల్లాలో యువగళం పాదయాత్ర ప్రభంజనంలా సాగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు గత ప్రభుత్వం ఏమీ చేయకపోగా వాటాలు ఇవ్వలేదని ఉన్న సంస్థలను తరిమేసింది. వైకాపా హయాంలో తీసుకొచ్చిన ఒక్క కంపెనీ పేరైనా చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు రూ.8లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దానికి సంబంధించిన పనులు ప్రారంభించాం. దానిలో భాగంగానే బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నందుకు గర్వంగా ఉంది. ఈ ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు ఇవ్వాలన్నది ప్రభుత్వం ఆలోచన" అని లోకేశ్ అన్నారు.

బీసీలను బలపర్చాలనే ఆలోచనకు..

## భాజపా వ్యతిరేకం

దిల్లీ జంతర్‌మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా కొనసాగుతోంది

- బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం
- జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయి
- స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి
- జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది
- దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది మా పార్టీ నిర్ణయం
- బీసీలను బలపర్చాలనే ఆలోచనకు భాజపా వ్యతిరేకం
- బీసీల లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021 జనాభా లెక్కలను వాయిదా వేశారు
- జనగణనతోపాటు కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు
- ఆ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలి : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

**దిల్లీ:** బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో దిల్లీ జంతర్‌మంతర్ వేదికగా బీసీ సంఘాల ధర్నా కొనసాగుతోంది. ఈ కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశాం. జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి లేదని కోర్టులు చెప్పాయి. స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి. జనగణనతో పాటు కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది మా పార్టీ నిర్ణయం. బీసీలను బలపర్చాలనే ఆలోచనకు భాజపా వ్యతిరేకం. బీసీల



లెక్కలు తేల్చాల్సి వస్తుందని 2021 జనాభా లెక్కలను వాయిదా వేశారు. జనగణనతోపాటు కులగణన చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఆ నివేదిక ప్రకారమే రిజర్వేషన్లు అమలు చేయాలి" అని సీఎం అన్నారు.

తిరుమల అభివృద్ధి, భక్తుల రద్దీ, భవిష్యత్తులో చేపట్టబోయే చర్యలపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల కాలంలో తీసుకున్న నిర్ణయాలపై టీటీడీ ప్రజెంటేషన్ ఇచ్చింది. టీటీడీ దర్శనాలు, వసతితో పాటు వేర్వేలు సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా రివ్యూలో చర్చించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు అవకాశం కల్పించేలా మాఢవీధులలో ఏర్పాట్లను అధికారులు సీఎంకు వివరించారు.

తితిదే సేవలు, కల్పించే సౌకర్యాల్లో..

# 100 శాతం మార్పు కనిపించాలి

సీఎం రివ్యూలో శ్రీవారి ఏకాంత సేవపై ప్రధానంగా చర్చ

భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల్లో తీసుకున్న చర్యలపై తితిదే అధికారులు సీఎం ఎదుట ప్రజంటేషన్ ఇచ్చారు

- భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం దిశానిర్దేశం
- దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చలు
- శ్రీవారి లడ్డు, అన్నప్రసాదంలో తీసుకొచ్చిన మార్పులపై అధికారులు నివేదిక అందించారు
- అమరావతిలో శ్రీవారి ఆలయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సీఎం చర్చలు
- సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు
- తిరుమలలో సేవలు బాగుంటేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది
- వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా తిరుమలను తీర్చిదిద్దాలి
- అనుభవజ్ఞుల పేరుతో అవసరం లేకపోయినా పాత వారిని కొనసాగించద్దు
- త్వరలో జేఈవో, సీవీఎస్‌వో, ఎస్వీబీసీ ఛైర్మన్, బర్డ్ డైరెక్టర్‌ల నియామకం చేపట్టాలి
- తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే)పై సీఎం చంద్రబాబు సమీక్ష

2 లో





**అమరావతి :** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే)పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అమరావతిలోని సచివాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. భక్తుల సౌకర్యాలు మెరుగుపరిచేందుకు గత 9 నెలల్లో తీసుకున్న చర్యలపై తితిదే అధికారులు సీఎం ఎదుట ప్రజంటేషన్ ఇచ్చారు. భక్తుల రద్దీ పెరుగుతున్న దృష్ట్యా భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై సీఎం దిశానిర్దేశం చేశారు. దర్శనాలు, వసతితో పాటు వివిధ సేవలపై భక్తుల నుంచి సేకరించిన అభిప్రాయాలపైనా చర్చించారు. బ్రహ్మోత్సవాలు, రథసప్తమి, వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సమయాలతో పాటు సాధారణ రోజుల్లో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సీఎం సమీక్షించారు. శ్రీవారి లడ్డు, అన్నప్రసాదంలో తీసుకొచ్చిన మార్పులపై అధికారులు నివేదిక అందించారు. గ్యాలరీల్లో సౌకర్యాల పెంపు, మరింత మంది భక్తులకు కనిపించేలా మాడవీధుల్లో ఏర్పాట్లను అధికారులు వివరించారు. అలిపిరిలో ఉన్న భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం, పద్మావతి అమ్మవారి దేవాలయం అభివృద్ధికి ప్రణాళిక, అమరావతిలో శ్రీవారి ఆలయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై సీఎం చర్చించారు. వీటికి సంబంధించిన నమూనాలను ఆయన పరిశీలించారు. రాష్ట్రం వెలుపల నిర్మాణంలో ఉన్న శ్రీవారి ఆలయాల పురోగతిపై అధికారులు నివేదిక అందించారు. తిరుమల ప్రతిష్ఠ పెంచడంతో పాటు భక్తులకు

సూర్య
గురువారం 03 ఏప్రిల్, 2025

# తితిదే సేవలు, కల్పించే సౌకర్యాల్లో...

# 100 శాతం మార్పు కనిపించాలి

(మొదటిపేజి తరువాయి)

మరింత దగ్గర చేయడం, సులభమైన, సౌకర్యవంతమైన సేవలకు సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. "తితిదే సేవలు, కల్పించే సౌకర్యాల్లో 100 శాతం మార్పు కనిపించాలి. తిరుమలలో సేవలు బాగుంటేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. అభివృద్ధి పనుల పేరుతో డబ్బులు ఇష్టారీతిన ఖర్చు పెట్టొద్దు. తితిదేలో మనం ధర్మకర్తలం, నిమిత్త మాత్రులం అని గుర్తు పెట్టుకోవాలి. వచ్చే 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా




తిరుమలను తీర్చిదిద్దాలి. అనుభవజ్ఞుల పేరుతో అవసరం లేకపోయినా పాత వారిని కొనసాగించద్దు. త్వరలో జేఈవో, సీవీఎస్‌వో, ఎస్వీబీసీ ఛైర్మన్, బర్డ్ డైరెక్టర్ల నియామకం చేపట్టాలి. వంద శాతం ప్రక్షాళన జరగాలి. ఏ స్థాయిలోనూ మినహాయింపు లేదు. అలిపిరిలో భక్తుల కోసం బేస్ క్యాంప్ నిర్మాణం చేపట్టాలి. 60 అనుబంధ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. తితిదే అందించే సేవలపైన భక్తుల ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి. త్వరలో వాట్సాప్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలి" అని సీఎం సూచించారు.

## అబ్బ.. కూల్ న్యూస్..

వచ్చే 3రోజులు వాతావరణం

**ఎండలు దంచి కొడుతున్నాయి.. భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్నారు.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొననున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మంగళ, బుధవారాల్లో ఉష్ణోగ్రతలు 40℃ లోపే పరిమితమైనట్లు పేర్కొన్నారు.**

ఎండలు దంచి కొడుతున్నాయి.. భారీగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం




అల్లాడుతున్నారు.. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రానున్న మూడు రోజులు రాష్ట్రంలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొననున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. మంగళ, బుధవారాల్లో ఉష్ణోగ్రతలు 40℃ లోపే పరిమితమైనట్లు పేర్కొన్నారు. రానున్న మూడు రోజులు కొన్నిచోట్ల ఎండలు, మరికొన్ని చోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. విచిత్రమైన వాతావరణ అంచనాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం (03-04-25) అల్లూరిసీతారామరాజు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో చెదురుమదురుగా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు, శుక్రవారం రాయలసీమ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురంమన్యం జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందన్నారు. అకాల వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశు-గొర్రెల కాపరులు చెట్లు క్రింద, పోల్స్, టవర్స్ క్రింద, బహిరంగ ప్రదేశాల్లో ఉండరాదన్నారు. అలాగే గురువారం శ్రీకాకుళం జిల్లా-6, విజయనగరం జిల్లా-5, పార్వతీపురంమన్యం జిల్లా-7, అల్లూరి సీతారామరాజు జిల్లా-3, తూర్పుగోదావరి-2 మండలాల్లో(23) వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు.

బుధవారం అనకాపల్లి(%ణ%) మాడుగుల 39.4℃, వైఎస్సార్(%ణ%) దువ్వూరులో 38.9℃, నంద్యాల జిల్లా కొత్తపల్లిలో 38.7℃, ఎన్టీఆర్ జిల్లా కొండపల్లిలో 38.6℃, పల్నాడు జిల్లా అమరావతి, పార్వతీపురంమన్యం జియ్యమ్మవలసలో 38.3℃, అన్నమయ్య జిల్లా వతలూరులో 38.2℃, గుంటూరు జిల్లా తాడేపల్లి, విజయనగరం జిల్లా నెలివాడ 38.1℃ అధిక ఉష్ణోగ్రతలు నమోదైందన్నారు.

## మామిడి సాగులో దూసుకెళ్తున్న రాష్ట్రాలు..

తెలుగు రాష్ట్రాలది ఎన్నో స్థానం అంటే..

మామిడి పండ్ల సీజన్ వచ్చింటేనే వేల కోట్ల బిజినెస్ మొదలవుతుంది. మన దేశంలో ఈ పండ్లకు ఉండే గిరాకీనే వేరు. ఒక్క ఎండాకాలంలోనే వేల హెక్టార్ల మామిడిని భారత్ ఇతర



దేశాలకు ఎగుమతి చేస్తోంది. అందులో కొన్ని రాష్ట్రాలు కీలకంగా ఉన్నాయి. ఆయా రాష్ట్రాలు ఈ సాగులో దూసుకుపోతున్నాయి. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలు కూడా గట్టి పోటీనివ్వడం విశేషం.. భారత్ కు మామిడి జాతీయపండు. దీన్ని పండ్లలో రారాజుగా పిలుస్తారు. మన దేశంలో అనేక రకాల రుచులు, ఆకారాలు, రంగులతో మామిడి పండ్లు అందుబాటులో ఉన్నాయి. ఒక్క మనదేశంలోనే 1500 రకాల మామిడి వెరైటీలు ఉన్నాయంటే నమ్మశక్యం కాదు. అందులోనూ ఒక్కో వెరైటీ ఒక్కో రకమైన రుచిని కలిగి ఉంటాయి. అల్ఫోన్సో, కేసర్, దశేరి, తోతాపురి, హిమసముద్ర, లంగ్రా, బేంగణపల్లి, జునగర్ మలక్ వంటివి భారతదేశంలో అత్యంత ప్రసిద్ధమైన మామిడి రకాలు. అయితే, మన దేశంలో మామిడి పండ్లను పండిస్తున్న రాష్ట్రాలలో ఇవి అగ్ర స్థానంలో ఉన్నాయి. వీటి సాగు, ఎగుమతులు దేశాన్ని మరింత సంపన్నం చేస్తున్నాయి. మరి వీటిలో తెలంగాణ, ఏపీ ఏ స్థానంలో ఉన్నాయి? మన దగ్గర వీటి వల్ల ఎంత బిజినెస్ అవుతుందో తెలుసుకుందాం..

**ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రాలు:**

**ఉత్తరప్రదేశ్:** సుమారు 264.93 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 4540.23 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో అగ్రస్థానంలో ఉంది.

**ఆంధ్రప్రదేశ్:** సుమారు 332.97 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 3163.32 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో రెండవ స్థానంలో ఉంది.

**కర్ణాటక:** సుమారు 192.61 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 1829.21 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో మూడవ స్థానంలో ఉంది.

**తెలంగాణ:** సుమారు 180.62 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 1681.6 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో నాల్గవ స్థానంలో ఉంది.

**బీహార్:** సుమారు 150.64 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 1479.58 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఐదవ స్థానంలో ఉంది.

**గుజరాత్:** సుమారు 153.18 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 1241.59 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఆరవ స్థానంలో ఉంది.

**తమిళనాడు:** సుమారు 160.94 వేల హెక్టార్ల విస్తీర్ణంలో, 1156.99 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో ఏడవ స్థానంలో ఉంది.


**మామిడి ఎగుమతులు:** జాతీయ ఉద్యానవన బోర్డు ప్రకారం, 2002-03లో భారతదేశం మామిడి పండ్ల ఎగుమతులు సుమారు 45,000 టన్నులుగా అంచనా వేశారు. దీని విలువ రూ. 100 కోట్లు (రూ. 1 బిలియన్). తాజా మామిడి పండ్లు బంగ్లాదేశ్, యుఎఇ, సౌదీ అరేబియా, యూకేకు ఎగుమతి చేస్తున్నారు. అయితే మామిడి గుజ్జు యుఎఇ, సౌదీ అరేబియా, కువైట్, నెదర్లాండ్స్, యుఎస్ఎ యుకెలకు పంపుతున్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు..

### ఆస్తుల వివరాలు తెలిస్తే షాకవుతారు!

**గత మార్చి నెలలో జరిగిన శాసనసభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సూచనలకు అనుగుణంగా నాగబాబు శాసనమండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు..**

ఏపీ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా ఎన్నికైన జనసేన నేత కొణిదల నాగబాబు, బీజేపీ నేత సోము వీర్రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ఇద్దరు నేతలతో మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు శాసనమండలి సభ్యునిగా బుధవారం మండలి ఛైర్మన్ మోషేన్ రాజు సమక్షంలో ప్రమాణం చేసి బాధ్యతలు చేశారు. గత మార్చి నెలలో జరిగిన శాసనసభ్యుల కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమిలో భాగంగా జనసేన అభ్యర్థిగా పోటీకి దిగిన నాగబాబు ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సూచనలకు అనుగుణంగా నాగబాబు శాసనమండలిలో ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. శాసనమండలి ఛైర్మన్ కార్యాలయంలో ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నాగబాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సచివాలయంలో మర్యాదపూర్వకరంగా కలిశారు.



**నాగబాబు ఆస్తుల వివరాలు:** ఇదిలా ఉండగా, నాగబాబు ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన సమయంలో ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో తన ఆస్తులు, అప్పుల వివరాలను వెల్లడించారు. చరాస్తుల విలువ సుమారు రూ.59 కోట్లు ఉంగా, నాగబాబు దగ్గర బాండ్లు, మ్యూచువల్ ఫండ్స్, నగదు కలిపి రూ.59 కోట్ల ఆస్తులు ఉన్నాయి. అలాగే మ్యూచువల్ ఫండ్స్/బాండ్లు రూ.55.37 కోట్లు, చేతిలో నగదు రూ.21.81 లక్షలు, బ్యాంకు నిల్వలు రూ.23.53 లక్షలు, ఇతరులకు ఇచ్చిన అప్పులు రూ.1.03 కోట్లు ఉన్నాయి. బెంజ్ కారు విలువ రూ.67.28 లక్షలు, హ్యుందాయ్ కారు రూ.11.04 లక్షలు,

**బంగారం, వెండి విలువ:** బంగారం, వెండి రూ.57.99 లక్షల విలువైన 724 గ్రాముల బంగారం, భార్య వద్ద 55 క్యారట్ల వజ్రాలు (రూ.16.50 లక్షలు), 20 కేజీల వెండి (రూ.21.40 లక్షలు), హైదరాబాద్ పరిసరాల్లో 11 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయి. అలాగే హైదరాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో భూములున్నాయి. రంగారెడ్డి జిల్లాలో 2.39 ఎకరాల భూమి రూ.రూ.5.3 కోట్లు, మెదక్ జిల్లా నర్సాపూర్‌లో 8.28 ఎకరాల భూమి రూ.82.80 లక్షలు, రంగారెడ్డి జిల్లా టేకులా పల్లిలో 1.07 ఎకరాల భూమి రూ.53.50 లక్షలు, హైదరాబాద్ మణికొండలో విల్లా రూ.2.88 కోట్లు, మొత్తం స్థిరాస్తుల విలువ రూ.11.20 కోట్లు

**మెగా బ్రదర్స్‌కు అప్పులు:** అఫిడవిట్‌లోని ఆసక్తికర అంశాల్లో ఒకటి అన్న చిరంజీవి, తమ్ముడు పవన్ కల్యాణ్ దగ్గర అప్పులు తీసుకున్న విషయం. చిరంజీవి దగ్గర రూ.28.48 లక్షలు అప్పు, పవన్ కల్యాణ్ దగ్గర రూ.6.90 లక్షలు అప్పు తీసుకున్నట్లు నాగబాబు అఫిడవిట్ సమయంలో ప్రకటించారు. ఇదే కాకుండా, బ్యాంక్ హౌసింగ్ లోన్ రూ.56.97 లక్షలు, కారు రుణం రూ.7.54 లక్షలు ఉన్నట్లు ప్రకటించారు.

## ఇంటర్ విద్యార్థులకు గుడ్ న్యూస్..

రిజల్ట్స్ ఎప్పుడంటే..

**తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులను ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించింది. మార్చి 30న వేసవి సెలవులు ప్రారంభమయ్యాయని.. జూన్ 1 వరకు ఈ సెలవులు కొనసాగుతాయని తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీలన్నీ ఈ వేసవి సెలవులను తప్పనిసరిగా పాటించాలని ఇంటర్ బోర్డు సూచించింది.**

తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ కాలేజీలకు వేసవి సెలవులను ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించింది. మార్చి 30న వేసవి సెలవులు ప్రారంభమయ్యాయని.. జూన్ 1 వరకు ఈ




సెలవులు కొనసాగుతాయని తెలిపింది. ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీలన్నీ ఈ వేసవి సెలవులను తప్పనిసరిగా పాటించాలని ఇంటర్ బోర్డు సూచించింది. వేసవి సెలవుల్లో ఏదైనా కాలేజీలు అనధికారికంగా క్లాసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇంటర్ బోర్డ్ హెచ్చరించింది. ఎవరైనా అనధికారికంగా తరగతులు నిర్వహిస్తున్నట్టు తెలిస్తే ఇంటర్ బోర్డు దృష్టికి తీసుకురావాలని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించింది. వేసవి సెలవులను విద్యార్థులు స్వీయ అధ్యయనం, స్కిల్ డెవలప్మెంట్ కొరకు వినియోగించుకోవాలని తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ సూచనలు చేసింది. 2025 %-% 2026 అకాడమిక్ ఇయర్ కోసం తిరిగి జూన్ 2న తిరిగి ఇంటర్ కళాశాలలు తెరుచుకొనున్నట్లు తెలిపింది. మరోవైపు ఇంటర్ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ వేగవంతంగా జరుగుతుంది. ఏప్రిల్ చివరి నాటికి ఫలితాలను వెల్లడించేందుకు ఇంటర్ బోర్డు సన్నాహాలు చేస్తుంది. పరీక్షా ఫలితాల్లో పారదర్శకత పాటించేలా పకడ్బందీ ఏర్పాట్లతో సమాధాన పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారు అధికారులు.. అంతా సవ్యంగా జరిగితే.. ఈ నెల నాటికి ఫలితాలు వెలువడనున్నాయి..

## లోన్ కిస్తీలు కట్టలేదని...

# గొర్రెలు ఎత్తుకెళ్లారు..

మీకు సామాన్యులు అంటే లోకువేలే..

**ఆస్తి పన్ను కట్టలేదని.. హైదరాబాద్‌లో దుకాణం ఎదుట పన్ను విభాగం అధికారులు జేసీబీతో గుంత తవ్విన వ్యవహారం ఇటీవల చర్చనీయాంశమైంది. ఈ పని చేసిన సిబ్బందిపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా ఈ తరహా ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచిలో వెలుగుచూసింది.**

ఖమ్మం జిల్లా కూసుమంచిలోని డీసీసీబి బ్యాంకులో రుణం తీసుకున్నాడు ఓ వ్యక్తి. అతను లోన్ సకాలంలో చెల్లించకపోవడంతో మేనేజర్ అప్పు కింద అతని వద్ద ఉన్న




గొర్రెలు తీసుకురావడం కలకలం రేపింది. గతంలో కిస్తీలు చెల్లించలేదని.. బ్యాంకుల వాళ్లు ఇళ్ల దర్వాజాలు, కిటికీలు తీసుకెళ్లిన వైనం చూసాం. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటిమీద పడి గొర్రెలను తీసుకెళ్లిన ఘటన జరగ్గా, విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూసుమంచి మండలం గోరిలపాడు తండాకు చెందిన బానోత్ లింగా అనే యువకుడు కూసుమంచి డీసీసీబీ బ్యాంకులో 50,000 వేల రూపాయలు ముద్ర లోన్ తీసుకున్నాడు. గత కొద్దికాలంగా ఇంట్లో పెద్దలకు ఆరోగ్య అవసరాల కోసం డబ్బులు ఖర్చులు కాగా.. గత ఆరు నెలలుగా ఈఎంఐలు చెల్లించడం లేదు. దీంతో డీసీసీబీ బ్యాంకు లేడీ మేనేజర్.. తమ సిబ్బందితో లింగా ఇంటికి వెళ్లి అప్పు కింద అతని వద్ద ఉన్న గొర్రెలను తీసుకెళ్లింది. దీంతో బాధితుడు మరోచోట అప్పు చేసి 10వేల రూపాయిలు కట్టడంతో గొర్రెలను బాధితుడు ఇంటికి తరలించారు. వరసగా ఉగాది, రంజాన్ సెలవులు ఉండటంతో విషయం బయటకు రాలేదు. డీసీసీబీ మేనేజర్ నిర్వాకంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడా బాబులు వేలు కోట్లు నొక్కేసి.. విదేశాల్లో ఎంజాయ్ చేస్తుంటే ఏం చేయలేని బ్యాంకుల వాళ్లు.. పేద, మధ్యతరగతి వర్గాలపై ఈ రకంగా దాష్టీకం ప్రదర్శించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నిస్తున్నారు.

## కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై స్పందించిన కేంద్రం..

తెలంగాణ ప్రభుత్వానికి లేఖ..

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రాంతంలోని భూముల వేలం తెలంగాణలో హాట్‌టాపిక్‌గా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా ప్రతిపక్ష పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తున్నాయి. భూములు అమ్మితేగాని ప్రభుత్వం నడవదా అంటూ బీజేపీ ప్రశ్నిస్తోంది. కంచ గచ్చిబౌలి 400 భూముల విషయంలో చర్యలు తీసుకోవాలంటూ బీజేపీ నేతలు.. ఇప్పటికే.. కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు.. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు. దీనిపై పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ స్పందించింది.. దీనిపై సమగ్ర నివేదికను కోరుతూ తెలంగాణ ప్రభుత్వానికి లేఖ రాసింది.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అటవీ భూమిని స్వాధీనం చేసుకునే విషయానికి సంబంధించి పూర్తి వివరాలతో రిపోర్ట్ ఇవ్వాలని కోరింది. పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ద్వారా తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా, కంచ గచ్చిబౌలి గ్రామంలో అక్రమంగా చెట్ల నరికివేత, వృక్షసంపద తొలగింపు గురించి మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు అందింది.. ఈ భూమిలో కనిపించే వన్యప్రాణులు, సరస్సులకు.. ఈ ప్రాంతంలో కనిపించే ప్రత్యేకమైన రాతి నిర్మాణాలకు నష్టం వాటిల్లిందని ఆరోపిస్తూ ప్రింట్, సోషల్ మీడియాలో వివిధ వార్తా కథనాలు వచ్చాయి. దీనిపై పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు.. పార్లమెంటు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధుల నుండి వ్యక్తిగతంగా వివిధ ఫిర్యాదులను అందుకుంది. ఈ విషయంపై వెంటనే వాస్తవ నివేదికను అందించండి.. భారత అటవీ చట్టం, వన్యప్రాణుల రక్షణ చట్టం, వాన్ (సంరక్షణ ఏవం సంవర్ధన్) అధినియం నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్య తీసుకోండి.. గౌరవనీయులైన కోర్టులు, ట్రిబ్యునళ్ల ఇతర చట్టాలు లేదా ఆదేశాలను ఉల్లంఘించలేదని నిర్ధారించుకోండి. పైన కోరిన విధంగా ఈ విషయంలో వాస్తవ నివేదిక.. చర్య తీసుకున్న నివేదికను మంత్రిత్వ శాఖకు సమర్పించాలి.. అంటూ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ ఎస్. సుందర్ తెలంగాణ ప్రభుత్వానికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## హత్య కేసు నిందుతున్ని
# అరెస్ట్ చేసిన పోలీసులు

**హిందూపురం ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు హిందూపురము సబ్ డివిజనల్ అధికారి మహేష్ ఆధ్వర్యములో మంగళవారం సాయంకాలం లేపాక్షి మండలం లేపాక్షి గ్రామ శివార్లలోని కొండూరు క్రాస్ వద్ద నిందితుడు తలారి అశ్వర్థప్ప (32)ను హిందూపురం రూరల్ సి ఐ కె.జనార్ధన్, లేపాక్షి యస్ ఐ నరేంద్ర మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో అరెస్ట్ చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు. నిందితుడు తలారి అశ్వర్థప్ప తన సోదరుడు రామాంజినప్పను వ్యక్తిగత వివాదాల కారణంగా హత్య చేసినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. ఈ యేడాది మార్చి 30 న రాత్రి లేపాక్షి గ్రామంలో మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదని కోపంతో తన అన్న రామాంజినప్ప తలపై బండరాయితో మోదీ అనంతరం మిద్దెపై నుంచి కిందికి తోసినట్లు నిందితుడు తాను చేసిన నేరమును ఒప్పుకొన్నాడని సి ఐ తెలిపారు. ఈ ఘటనపై బాధితుడి భార్య రాధ లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి మంగళవారం సాయంత్రం నిందితుడుని కల్లూర్ క్రాస్ వద్ద పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు చెప్పారు. అరెస్టు సమయంలో నిందితుడి వద్ద ఉన్న నేరం చేయు సమయంలో వేసుకున్న బట్టలు (ఎరుపు రంగు టి-షర్ట్, బూడిద రంగు ప్యాంటు) స్వాధీనం చేసుకుని కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పెద్దమనుషుల సమక్షంలో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులోని ముద్దాయిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీమరియు డిఎస్పీఅభినందించారు.



## పద్మగూడెం పాత సొసైటీని రద్దు చేసి
# కొత్త కమిటీని ఎన్నుకోవాలి

**అప్పటి వరకు గోదావరిలో ఒక్క ఇసుక రేణువు కూడా బయటకు పోదు**

**మూడు గ్రామాల సభ్యులు డిమాండ్**

**మణుగూరు ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని పద్మగూడెం పాత గిరిజన సొసైటీని రద్దు చేయాలని పెద్దమ్మతల్లి ట్రైబల్ ఇసుక క్వారీ లేబర్ కాంట్రాక్ట్ పరస్పర సహకార సంఘం లిమిటెడ్ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం స్నేహ గార్డెన్ లో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ గిరిజన ఇసుక సొసైటీ పేరుతో పాత కమిటీ వారు దోచుకుంటున్నారని ఆరోపించారు. 140 మంది సభ్యులతో కమిటి ఏర్పడగా పది సభ్యులు ప్రధాన కమిటీగా వ్యవహరించే వారని తెలిపారు. అందులో ఐదుగురు సభ్యులు తొలిగి పోవడంతో మిగతా 5మంది మాత్రమే పెత్తనం చేలాయించి కాంట్రాక్టర్లతో కుమ్మకై అందినకాడికి దోచుకున్నారని మిగతా మూడు గ్రామాల సభ్యులు ఆరోపణలు వ్యక్తం చేశారు. 5 సంవత్సరాలుగా కమిటీని రద్దు చేయకుండా కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పద్మగూడెం, కొమ్ముగూడెం, కొత్త కొండాపురం గ్రామస్థులకు న్యాయం జరిగే వరకు పద్మగూడెం ఇసుక ర్యాంపు లోనుండి ఒక్క ఇసుక రేణువు కూడా బయటకు పోనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పి సుశీల, పి నర్సమ్మ, సంధ్య, మౌనిక, సంధ్య, కనకదుర్గ, సునీత తదితరులు పాల్గొన్నారు.




## కర్నూలు - విజయవాడ మధ్య విమాన సర్వీసులు
# ప్రారంభించండి

**పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు**

**రామ్మోహన్ నాయుడును కోరిన రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన టిజి భరత్**

**కర్నూలు బ్యూరో ఏప్రిల్ 02సూర్య న్యూస్ :** కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభించాలని పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరినట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి కర్నూలు - విజయవాడ విమాన సౌకర్యంపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నానని కేంద్ర మంత్రి తెలిపినట్లు టి.జి భరత్ చెప్పారు. త్వరలోనే దీనికి సంబంధించి అడుగులు పడే అవకాశం ఉందని చెప్పారన్నారు. కర్నూలు - విజయవాడ విమాన సౌకర్యం కల్పించేందుకు కేంద్ర మంత్రి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇక్కడ అన్ని రకాల పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ఆయన తెలిపారు. విమాన సర్వీసు కూడా అందుబాటులోకి వస్తే పారిశ్రామికవేత్తల రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందన్నారు.



# బర్డ్ ఫ్లూ తో బాలిక మృతి..

**ఏపీలో తొలి మరణం**

**నరసరావుపేట ఏప్రిల్ 02సూర్య న్యూస్ :** పట్టణంలో బర్డ్‌ఫ్లూతో ఒక రెండు సంవత్సరాల చిన్నారి మృతిచెందిన సంగతి వెలుగులోకి వచ్చింది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ఈ చిన్నారి మరణం బర్డ్‌ఫ్లూ కారణమైందని నిర్ధారించింది. సమాచారం ప్రకారం, చిన్నారి పచ్చి కోడి మాంసం తినడంతో పాటు ఇమ్యూనిటీ తక్కువగా ఉండడం వల్ల బర్డ్‌ఫ్లూ వైరస్‌కి బలైంది. మార్చి 4న చిన్నారి పరిస్థితి విషమించడంతో మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రిలో చేర్చబడ్డది. చికిత్స పొందుతూ మార్చి 16న ఆ చిన్నారి మృతి చెందింది. చిన్నారి మరణంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ ప్రాంతంలోని ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మృతిచెందిన చిన్నారి ఇంటి సమీపంలో సర్వే నిర్వహించారు. ఈ సర్వే లో అనుమానిత లక్షణాలు ఉన్న ఇతరులు ఎవరూ లేరని, పొలినడులో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి లేదని అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం ప్రస్తుతం ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి ప్రొ క్రమ్ తీసుకుంటోంది, కానీ ప్రజలు బర్డ్‌ఫ్లూ గురించిఅవగాహన పెంచుకోవాలని సూచిస్తోంది.





# సొరంగ మార్గ సోయగం ఎల్ ఎల్ సి హిల్ కటింగ్

**సోయగాల సొరంగ మార్గం హిల్ కటింగ్....ప్రకృతి సిద్ధమైన కొండను చీల్చి అవతలకు ప్రవహిస్తున్న ఎల్ఎల్సి కాలువ నీరు...చూపరులను ఆకట్టుకుంటున్న హిల్ కటింగ్**

**హొళగుంద ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** ఈ భూ ప్రపంచంపై ఎన్నో అందాలు దేవుడి సృష్టిని చూపుతుంటే, అలాంటి వాటికి తీసిపోనిదిగా ఎల్ఎల్సి దిగువ కాలువ 4వ సెక్షన్ వద్దగల మనుషులతో చేయబడిన ఓ అపురూప దృశ్యంగా ఎల్ఎల్సీ కాలువ నిర్మాణం పై హిల్ కటింగ్ ఉండటం స్థానిక గ్రామస్తులకు చెప్పుకోదగ్గ సుందర దృశ్యంగా మారింది. ఇందులో భాగంగానే ఎల్ఎల్సీ కాలువ ప్రారంభ నిర్మాణ సమయంలో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ హయాంలో 1947లో సామాన్య మానవులతో కూలీలను ఏర్పాటు చేసి ఓ పెద్ద కొండను రెండుగా విడతీయడమే కాకుండా అందులో నుండి సొరంగ మార్గాన్ని ఏర్పాటు చేసి మరీ చూపురులను ఆకట్టుకునేలా హిల్ కటింగ్ నిర్మాణం ఉండటం ప్రకృతి అందాలతో పాటు మానవ నిర్మితమైన అందానికి ఓ ఉదాహరణగా నిలిచింది. అంతేకాకుండా ఈ స్వరంగ మార్గం ద్వారా తుంగభద్ర జలాశయం నుండి ఎల్ఎల్సీ కాలువకు విడుదలయ్యే మీరు ఇటు నుండి అవతల వైపుకు పోవడం ఆ



శబ్దం అందరినీ ఆకట్టుకోవడం స్థానిక ప్రజల మనసును చురగొన్న విషయంగా మారింది. ఎన్నో పండుగ పబ్బాల సమయంలో ఈ సోయగల సొరంగ హిల్ కటింగ్ చూడటానికి ఎంతోమంది ఇతర గ్రామస్తులు సైతం ఇక్కడకు




వచ్చి దీన్ని వీక్షించి సంతోషాన్ని వ్యక్తపరచటం చెప్పుకోదగ్గ విషయంగా మారింది.

## శ్రీ మారెమ్మ అవ్వ దేవర కు హాజరైన...
# ఎమ్మెల్యే విరుపాక్షి, తెర్నేకల్ సురేందర్ రెడ్డి

**దేవనకొండ ఏప్రిల్ 02సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గుమ్మారాళ్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అవ్వ దేవరకు ఎరుకల మహా దేవి కుమారులు ఎరుకుల రామాంజినేయులు ఎరుకుల మారేష్ (ఆర్మీ) ఆహ్వానం మేరకు గుమ్మారాళ్ల గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మారెమ్మ అవ్వ దేవరకు ముఖ్య అతిథిగా హాజరైన ఆలూరు ఎమ్మెల్యే వీరుపాక్షి, వైస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరై శ్రీ మారెమ్మ అవ్వను దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిట్టు, తువ్వదొడ్డి మోహన్ రెడ్డి,మద్దిలేటి రెడ్డి, సర్పంచ్ అరుణ్ కుమార్, అలిగేరి వెంకటరెడ్డి, రామ్ రెడ్డి, అశోక్ రెడ్డి, రాజేష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ వీరన్న, మనోహర్ రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## మహిళా సంఘాలకు క్రెడిట్ ప్లాన్‌పై
# శిక్షణ కార్యక్రమం

**దేవనకొండ ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయం నందు పొదుపు సభ్యులకు అవసరమైన జీవనోపాదులు మరియు ఋణాలు గూర్చి ఎంపిక చేసిన ఎన్యూమరేటర్లకు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రమణా రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెంకటలక్ష్మి, నరసన్న తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం లో ఉన్న డ్వాక్రా సంఘాలను ఒక యూనిట్ గా తీసుకొని ప్రతి ఐదు సంఘాలకు చదువుకున్న ఎన్యూమరేటర్ లను గుర్తించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి ఏడవ తేదీ వరకు క్షేత్రస్థాయిలో సంఘ సభ్యుల వద్దకు వెళ్లి మొబైల్ యాప్ ద్వారా కుటుంబ అవసరాలకు కావలసిన ఋణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందన్నారు. 2025-2026 సంవత్సరం నకు ఋణ ప్రణాళిక అంచనా కార్యక్రమాన్ని తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బందిలు మస్తాన్,ముద్దు రంగడు, ప్రభాకర్, స్వామన్నా, అకౌంటెంట్ శివ పాల్గొన్నారు.






## సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను పెండింగ్ లేకుండా
# పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 02 సూర్య న్యూస్** సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం నగరం లోని బి.క్యాంప్ లో. 56 వ వార్డు సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సచివాలయం సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిస్తూ సిబ్బంది హాజరు తో పాటు వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు... అనంతరం సేవలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు.. సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను త్వరితగతిన అందించాలని, సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రజలకు చిత్తశుద్ధితో సేవలు అందించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు.



## 6న శ్రీ సూగూరు ఆంజనేయ దేవాలయంలో
# శ్రీరామనవమి వేడుకలు

**హిందూపురం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** పట్టణంలో శ్రీ సూగూరు అంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని



ఆలయ కార్యనిర్వహణ అధికారి నరసింహ రాజు తెలిపారు. ఈ నెల 6 న ఆదివారం శ్రీరామ నవమి రథోత్సవం,కళ్యాణోత్సవమ, సాయంత్రం 4 గం.లకు ఉట్ల పరుష అనంతరం లంకా దహనం తది తర కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అదే విధంగా 7 న సోమవారం శ్రీ స్వాముల వారికి పట్టాభిషేకం,నిజ అశ్వ వాహనం నగరోత్సవం తది తర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. శనివారం, ఆదివారం,సోమవారం అష్టమి నవమి మరియు శుద్ధ దశమి వరకు పై దేవస్థానములో శ్రీ సీతారాముల ఆంజనేయస్వామి వారి రథోత్సవ కార్యక్రమములు అత్యంత వైభవముగా జరుగున శ్రీ సీతారాముల అంజనేయస్వామి వారి రథోత్సవాల కార్యక్రమములలో పూజాకర్తలు పాల్గొనాలని కోరారు. భక్తాదులు వారి శక్తి కొలది విరాళముగా ధన, కనక, వస్తు వాహనములు సమర్పించి రథోత్సవం కార్యక్రమములందు పాల్గొని శ్రీస్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావలయునని ఇ.ఓ కోరారు.

# మత్తులో యువ భవిత...!?

**పిల్లలపై ఆశలు పెట్టుకున్న తల్లి దండ్రుల కోరికలు, కల్లలు గానే మిగిలి పోతున్నాయి**

**పినపాక ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** యువత ప్రయోజకులవుతారని కుటుంబాలకు ఆసరా అవుతారని ఆశిస్తున్న తల్లిదం డ్రులకు తీరా నిరాశ ఎదురవుతోంది. ఈ దేశ భవిష్యత్తు నేటి యువత పైనే ఆధారపడి ఉందని, నేటి యువకులే రేపటి బావి భారత రాధసారధులని అనేక రకాలుగా కీర్తిస్తూ మాట్లాడుతున్న పాలకులు యువకుల జీవితా లతో ఆటలాడుకొంటున్నారు. మాదక ద్రవ్యాలను మాత్రం శాశ్వత ప్రాతిపదికన నిర్మూలించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గంజాయి స్మగ్లింగ్ జోరుగా సాగుతోందనే ఆరోపణలున్నాయి. ఎస్ ఎస్ సి ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కొందరు గంజాయి మత్తుకు బానిసలుగా మారుతున్నట్లు తెలుస్తోంది. పనిపాట లేనటువంటి కొందరు జులాయిలు విద్యార్థులతో పరిచయాలు ఏర్పరచుకుని గంజాయి మత్తులోకి దింపుతున్నట్లు ఆరోపణలు వచ్చిపడు తున్నాయి. ఇటీవల గంజాయి బ్యాచ్ లు కూడా ఎక్కువ వుతున్నట్టు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నట్లు తెలిసింది. బాగా శుద్ధి చేసిన గంజాయి పౌడర్ ను సిగరేట్లలో నింపి నిర్మానుష్య ప్రదేశంలో వాటిని తాగుతున్నట్లు తెలిసింది. పట్ట పగలు గంజాయి సేవించి, మత్తులోకన్ను,మిన్ను కానకుండ ఒక్క వెహికిల్ మీదా ముగ్గురు నల్గురు కూర్చుని అధిక



స్పీడుతో డ్రైవింగ్ చేసి ఎదురుగా వచ్చే వాహనదారులుకు ఆక్సిడెంట్ చేసి ప్రాణాలు పోగొట్టుకున్న వారు ఎందరో ఉన్నారు. తదితర ప్రాంతాల్లో గంజాయి బ్యాచ్ లు గంజాయి దమ్ము పీల్చుతున్నట్లు బస్సులలో పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. వాళ్ళ చర్యల్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఎక్కడ దాడులు చేస్తారోనని భయంతో వణికిపోతున్నామని బాధితులు కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే గంజాయి రవాణా విచ్చలవిడిగా కొనసాగుతోందనడానికి ప్రస్తుత పరిస్థితులే ఇందుకు కారణంగా తెలుస్తోంది. రైళ్లలో, బస్సులలో కార్లలో ద్విచక్ర వాహనాలలో సైతం తరలిస్తున్నట్లు తెలుస్తోంది. యువత మాదకద్రవ్యాల నుండి కాపాడడం కోసం చట్టం ఒక ప్రత్యేక ప్రణాళిక ద్వారా సాధ్యమవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు కాలేజీల వైపు అపరిచిత వ్యక్తులు సంచారం చేసే సమయాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని పోలీసులను విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సూర్య



### మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డికి

# మాతృ వియోగం



**రామాపురం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథ రామిరెడ్డికి మాతృ వియోగం కలిగింది. వారి మాతృమూర్తి పోలం రెడ్డి నాగులమ్మ (80) అకస్మాత్తుగా బుధవారం ఈ రోజు ఉదయం 6.30 గంటలకు మృతి చెందారు. అంత్యక్రియలు గురువారం నిర్వహించనున్నారు.

# ముగిసిన పదో తరగతి పరీక్షలు

**రామాపురం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** జిల్లాలో మంగళవారం తో పదో తరగతి పరీక్షలు ముగిశాయి. గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన పరీక్షలు ఎలాంటి ఇబ్బందు



ల్లేకుండా జరిగాయి. మొత్తం 121 పరీక్ష కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన సాంఘిక శాస్త్రం పరీక్షకు 21,879 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 216 మంది గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేశాయి. రేపటి నుంచి మూల్యాంకనం: పదోతరగతి పరీక్షలు ముగియడంతో గురువారం నుంచి జవాబుపత్రాల మూల్యాంకనం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు రాయచోటి బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాట్లు జరిగాయి. జిల్లాలోని ఆయా సబ్జెక్టులకు సంబంధించిన 1,200 మంది ఉపాధ్యాయులను నియమించారు. మూల్యాంకనానికి అన్ని ఏర్పాట్లు చేశామని, ఉపాధ్యాయులకు అన్ని వసతులు కల్పించామని డీఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు.

### ఎస్.కె.పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులను అభినందించిన

# పోలీసు శాఖ మరియు కసాపురం దేవస్థానం

**గుంతకల్లు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని కసాపురం దేవస్థానం వారు ఉగాది సందర్భంగా 30-03-2025 నుండి 01-04-2025 వరకు





గ్రామోత్సవం, రథోత్సవం,లంకా దహనోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కసాపురం దేవస్థానం వారి ఆహ్వానం మేరకు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు సేవ కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. దేవస్థానం నిర్వహించిన అన్ని కార్యక్రమాలలో పోలీస్ శాఖ వారితో కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా ఎన్సిసి విద్యార్థులు సేవలందించారు. రథోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దేవస్థానానికి వారి కుటుంబ సమేతంగా రావడం జరిగింది.వారిని ఎన్సీసీ విద్యార్థులు ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది.రథోత్సవం ముగిసిన తర్వాత ఎమ్మెల్యే ఎన్సిసి విద్యార్థులను కలిసి మీరు చేస్తున్నటువంటి సేవ అనేకమందికి ఆదర్శప్రాయం. మీరు ఇలాగే అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొని మీ తల్లిదండ్రులకు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఎన్సిసి విద్యార్థులకు సూచించి వారిని అభినందించారు. కార్యక్రమాలన్నీ ముగిసిన తర్వాత పోలీస్ శాఖ వారు ఉత్సవసేవలో పాల్గొన్నటువంటి ఎన్సిసి విద్యార్థులందరికీ దేవస్థానం ఉప కమిషనర్ కార్యనిర్వహణ అధికారి కె. వాణి చేతులమీదుగా ప్రశంసా పత్రం మరియు ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య ఎన్సిసి విద్యార్థుల సేవలను కొనియాడి వారిని అభినందించడం జరిగింది. అలాగే ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ బాలకృష్ణ అధ్యాపకులు జనార్ధన శాస్త్రి డాక్టర్. కే. గోపి నాయక్, శివకుమార్ ఎన్సిసి విద్యార్థులను అభినందించారు.

### ఎస్టీ కాలనీలో మధ్యాహ్నం భోజనం చేస్తున్న మహిళలకు భాష యూత్ ఫౌండేషన్ ద్వారా

# సహాయం వనమాల జనార్ధన్

**విడవలూరు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** కోవూరు నియోజకవర్గం రామతీర్థం ఎస్టీ కాలనీలో ఉన్న ఎలిమెంటరీ స్కూల్లో మధ్యాహ్నం భోజనం లో పనిచేస్తున్న కృష్ణవేణి కి



15 మంది పిల్లలు ఉండటంతో 3000 జీతం ఇస్తున్నారని ఆ జీతం నాకు సరిపోదని నేను కొనసాగలేనని ఆమె పేరెంట్స్ మీటింగ్లో అనటంతో అది విన్న భాష యూత్ ఫౌండేషన్ వనమాల జనార్ధన్ భాషా యూత్ ఫౌండేషన్ ద్వారా నెలకి 2000 చొప్పున సంవత్సరం మొత్తం ఇస్తానని హామీ ఇచ్చారు హామీ ఇచ్చినట్టుగానే నెల నెల రెండు వేల రూపాయలు ఇస్తూ వచ్చారు కృష్ణవేణి మాట్లాడుతూ నాకు తక్కువ జీతం వస్తుందని పేరెంట్స్ మీటింగ్లో తెలిపాను నేనిక కొనసాగనని కూడా తెలిపాను అది విన్న భాషా యూత్ ఫౌండేషన్ వనమాల జనార్ధన్ నాకు 2000 నెల నెల ఇస్తానని హామీ ఇచ్చారు భాష యూత్ ఫౌండేషన్ ద్వారా నాకు 2000 తీసుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. భాషా యూత్ ఫౌండేషన్ వనమాల జనార్ధన్ మాట్లాడుతూ నేను పేరెంట్స్ మీటింగ్ కి వెళ్ళినప్పుడు అక్కడ కృష్ణవేణి నాకు 3000 సరిపోవటం లేదు అని అనటంతో భాష యూత్ ఫౌండేషన్ ద్వారా సహాయం చేద్దామని అనుకున్నాను ఇప్పుడు భోజనం మానేస్తే పిల్లలు ఇబ్బంది పడతారని భాషా యూత్ ఫౌండేషన్ ద్వారా నెలకి 2000 ఇస్తానని హామీ ఇచ్చాను దానిని నెరవేర్చడం కూడా జరిగింది. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆశీస్సులతో భాష యూత్ ఫౌండేషన్ ద్వారా ఇలాగే ఎన్నెన్నో కార్యక్రమాలు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 340సి జాతీయ రహదారి నిర్మాణ పనులను పూర్తి చేస్తాం

### : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల/పాములపాడు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** ఎన్హెచ్ఏఐ చేపడుతున్న 340-సి జాతీయ రహదారుల







నిర్మాణంలో తలెత్తిన భూ సేకరణ, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించి పెండింగ్ లో ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. బుధవారం పాములపాడు మండలం రుద్రవరం, జూటూరు గ్రామాల మీదుగా వెళ్లే 340సి జాతీయ రహదారుల పనులలో తలెత్తిన అడ్డంకులపై జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ లతో కలిసి రహదారి నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు అడ్డంకిగా ఉన్న స్ట్రక్చర్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి సంబంధిత అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలిసిన మీడియా విలేకరులతో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ కర్నూలు నుండి ఆత్మకూరు 340-సి జాతీయ రహదారి నిర్మాణ పనులు వచ్చిన అడ్డంకులను తొలగించి రహదారి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామ సమీపంలో రహదారి నిర్మాణ పనులకు అడ్డంకిగా ఉన్న 600 మీటర్ల పరిధిలో వున్న నిర్మాణాలు, ఇతర భూ సేకరణ సమస్యలను వెంటనే పరిష్కరించి రహదారి నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల పనులు పూర్తయితే ప్రధానంగా ప్రయాణికులకు, ఎగుమతి దిగుమతులకు సంబంధించి మార్కెటింగ్ రవాణా ఏర్పడి జిల్లా అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు. రెండవ విడతలో ప్రారంభమయ్యే ఆత్మకూరు నుండి దోర్నాల వరకు చేపట్టే రహదారి పనులకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించి సంబంధిత డిపిఆర్ లను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరిగిందన్నారు. ప్రతిపాదనలు మంజూరు అయ్యేలోగా మొదటి విడత జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తి కావాలన్నారు. రహదారి నిర్మాణ పనులకు వేగవంతంగా పూర్తి అయ్యేందుకు భూ యజమానులు సహకరించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

### రక్షణ రంగంలో పెండింగ్ ప్రాజెక్టులు

# త్వరగా పూర్తి చేయండి..

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**ఢిల్లీలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను కలిసిన టి.జి భరత్**

**ప్రాజెక్టుల పురోగతిపై చర్చించిన మంత్రి**

**కర్నూలు బ్యూరో ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల పనులు చురుగ్గా కొనసాగించాలని రక్షణ మంత్రి రాజ్ నాథ్



సింగ్‌ను.. రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ కోరారు. ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై ఆయన చర్చించారు. పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కోరినట్లు మంత్రి తెలిపారు. రక్షణ



రంగానికి సంబంధించిన ప్రాజెక్టుల ఏర్పాటు విషయంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రిని కోరినట్లు తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టులపై కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు టి.జి భరత్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని ఇరువురి మధ్య చర్చ వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఎన్నో ఏళ్ల నుండి ఉన్న అనుబంధాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారని చెప్పారు. ఇక ఏపీకి సంబంధించిన ప్రాజెక్టులపై పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటానని రాజ్ నాథ్ సింగ్ హామీ ఇచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్షిస్తానని రాజ్ నాథ్ సింగ్ చెప్పారన్నారు. ఏపీలో ఏ రంగంలోనైనా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని టి.జి భరత్ అన్నారు. పెట్టుబడిదారులతో నిత్యం సమీక్షిస్తూ ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు.

### కూటమిపాలన ప్రభుత్వ పాలన కాదు

# టిడిపి పాలన

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి

**రామాపురం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** పది నెలలో జరిగిన కూటమిపాలన కూటమి ప్రభుత్వం పాలనగా గుర్తించలేమని ఇది కేవలం టిడిపి ప్రభుత్వ పాలన అని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి



రమేష్ కుమార్ రెడ్డి ఆరోపించారు. 2024- 25 సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ చేయాలనుకున్న రెడ్ బుక్ కార్యక్రమాలు అమలు అమలవుతున్నాయని ఆరోపించారు. పది నెలల్లో కేవలం జగన్ పై నిందలు వేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేయక హామీలు నెరవేర్చగా కాలం గడిపిందన్నారు. 24 - 25 బడ్జెట్ కానీ , నవంబర్ లో నిర్వహించిన ఓటాన్ బడ్జెట్లో గాని కేటాయించిన బడ్జెట్ ను ఇప్పటివరకు ఎక్కడ ఖర్చు పెట్టలేదు, సూపర్ సిక్స్ అమలు చేయలేదన్నారు. బిజెపి, జనసేనల తో ఏర్పడిన ప్రభుత్వం టిడిపికి గైడ్ చేస్తారన్న ఆలోచనలతో ప్రజలు అఖండ మెజారిటీ ఇచ్చారు, కానీ వారు ప్రజల ఆశలు వమ్ము చేశారని ఆరోపించారు. గతేడాది ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఎగ్గొట్టారని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ల కొరకు వెళితే హౌస్ బోర్డు కనబడేదని గుర్తుచేశారు. 24 - 25 సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య అమాంతంగా తగ్గిపోయింది,పాఠశాలలు మూతపడే రోజులు వచ్చాయని, విద్యా వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందన్నారు. శాంతి భద్రతలు క్షీణించాయని, గ్యాంగ్ వార్ విచ్చలవిడిగా బహిరంగంగా ఒకపక్క వైఎస్ఆర్సిపి నేతలపై, మరోపక్క ఆధిపత్యం కోసం పరస్పర దాడులు చేసుకుంటున్నారు. గతంలో ఎప్పుడు లేని విధంగా మతసామరస్యం క్షిణించింది, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవడంలో విఫలమైందని ఆరోపించారు. భూ కబ్జాలు, వీపరీతమైన అవినీతి, ఇష్టారాజ్యంగా టెండర్లు తీసుకోవడం వాటిపై విచారణ లు లేవన్నారు. ఇక విద్యుత్ శాఖలో ట్రాన్స్ఫార్మర్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు, రైతులపై ఎందుకింత కక్ష? రైతు భరోసా ఇచ్చారా? అని ప్రశ్నించారు. కరువు పీడిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లా కు కరువు జిల్లాలో చోటు ఇవ్వడం లేదన్నారు. హంద్రీనీవా రుపాయి ఖర్చు చేయలేదు, వేలిగల్లు కు ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అయ్యేదన్నారు. చంద్రబాబు తో 25 ఏళ్ళు ప్రయాణం చేశా? అప్పట్లో ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా లేక చంద్రబాబు గవర్నెన్స్ లో దిట్టా అని వారి పత్రికలు చెప్పిందే నిజాలుగా నమ్మాల్సివచ్చిందని తెలిపారు. లక్కిరెడ్డిపల్లి జడ్పిటిసి పై దాడి చేస్తే ఇంత వరకు ఒక్కడని అరెస్టు చేయలేదన్నారు. సంబేపల్లి లో ప్రభుత్వ బోర్డు వున్న స్థలాలు దర్జాగా కబ్జాలు చేసేశారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సంబేపల్లి పర్యటిస్తే, ట్రాక్టర్లు, కార్లు, బస్సుల వున్న వారికి ఎలక్ట్రిక్ ఆటోలు ఇచ్చారని వారు అర్హులా... నిజమైన లబ్ధిదారులా? అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం ప్రగతి సాధించిదంటే కేవలం బెల్టు షాపులోనే, ఒక్క నియోజకవర్గంలో 1200 బెల్టు షాపులు పెట్టారంటే మద్యం అమ్మకాలతో బ్రహ్మాణమైన ప్రగతి సాధించిందని ఎద్దేవా చేశారు. పది నెలలు వెయిట్ చేశాం... ప్రజల పక్షాన పోరాడుతాం... ప్రజలకోసం వేనక్కు తగ్గే ప్రసక్తిలేదని హెచ్చరించారు.

# విజన్ 2047లో భూ పంపిణీ చేర్చాలి

### వ్యవసాయ కార్మిక సంఘం

**దేవనకొండ ఏప్రిల్ 02సూర్య న్యూస్ :** ప్రభుత్వం పేదరిక నిర్మూలన కొరకు 2047 విజన్ పేరుతో పేదరికం నిర్మూలన చేస్తానంటుందని అందరికీ భూమి ఉన్నప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యమని గ్రామీణ ప్రాంతాల పేదలకు రెండు ఎకరాల భూ పంపిణీ విజన్లో చేర్చాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి నారాయణ డిమాండ్ చేశారు. బుధవారం నాడు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమావేశం దేవనకొండ మండల కేంద్రంలోని సిఎల్ఆర్సి భవన్ లో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు వీరశేఖర్, కె.వి నారాయణలు మాట్లాడుతూ ప్రజలను మభ్య పెట్టే విజన్ లు కాకుండా గ్రామీణ ప్రాంతాల పేద ప్రజల పేదరికం నుండి దూరం చేసే విజన్ లు కావాలని అది కేవలం మాటలతోనూ రావని ప్రజానీకానికి ప్రభుత్వం వైపు నుండి ఆర్థికంగా స్వయం శక్తితో ఎదగడానికి అవసరమైన భూ పంపిణీ గ్రామీణ ప్రాంతాల్లో అవసరమని వారు పేర్కొన్నారు పీ ఫోర్ పేరుతో ప్రభుత్వం ఆర్భాటం చేస్తుందని ఆర్భాటంగా నిజంగా పేదరిక నిర్మూలన సాధ్యం కావాలంటే సంక్షేమ ,అభివృద్ధి సమతుల్యతో ఉండి గ్రామీణ ప్రజలపై భారాలు తగ్గించేదిగా ఉండాలని పేర్కొన్నారు ఒకవైపు ప్రజలపై అన్ని రకాల భారాలు వేస్తూ అదేవిధంగా రైతాంగాన్ని గిట్టు బాటు ధర లు లేకుండా, రైతులు వ్యవసాయం నుండి దూరం చేసే చర్యలను అరికట్టకుండా పేదరికం నిర్మూలన సాధ్యం కాదని సంపద సృష్టించే వర్గాలకు ప్రభుత్వం అండగా నిలవాలని



వారు పేర్కొన్నారు నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి దొరకడం లేదని ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి అదే విధంగా ఫుట్ పాత్ ల మీద, చిమ్మ చీకటి లో పొలాల్లోనూ చిన్నపాటి గుడిసెలు వేసుకొని కాలం గడుపుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ఆత్మగౌరవంతో బతికిన సన్న చిన్నకారు రైతులు కూడా వలసలు వెళ్లడం బాధాకరమని వలసల నివారణ పై నిర్దిష్టమైన చర్యలు తీసుకొని కరువులకు జిల్లాలో సాగునీటి పండితులు పూర్తి చేయడం ద్వారా పేదరిక నిర్మూలన సాధ్యమని వారు పేర్కొన్నారు భవిష్యత్తులో భూమి ఇల్లు ఇళ్ల స్థలాల కై కరువు నివారణ లో భాగంగా పెండింగ్ ప్రాజెక్టు ల సాదనకై




వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమిస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న, తిక్కన్న, బాలకృష్ణ, సహాయ కార్యదర్శులు రామాంజనేయులు,శ్రీ రాములు ఆయా మండలాల నాయకత్వం మరియు సిఐటియు మండల కార్యదర్శి అశోక్, డివైఎఫ్ఐ నాయకులు నాగేంద్ర,స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు యూసుఫ్ భాష, బజారీ ,రాముడు, వెంకటేష్ ఆచారి, ఈరప్ప డివైఎఫ్ఐ మండల నాయకులు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన

## తెదేపా ఇంచార్జ్ బీటెక్ రవి

**పులివెందుల ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అవసరమైన వారికి అందిస్తున్నామని పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి



రవీంద్రనాథ్ రెడ్డి, తెలిపారు, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 37 మంది లబ్ధిదారులకు 11,73,566/- చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు దేవి రెడ్డి సంజీవరెడ్డి, మరి కొంతమంది , టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నువ్వులకు గిట్టుబాటు ధర కల్పించాలి

### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి

**పులివెందుల ఏప్రిల్ 02సూర్య న్యూస్:** ఈ ఏడాది ఉష్ణ మండలపు పంటగా సాగు చేసిన నువ్వులకు గిట్టుబాటు ధర కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కేతిరెడ్డి తిరుపాల్



రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. వేంపల్లి మండలం అయ్యవారిపల్లి గ్రామంలో నువ్వుల పంట నూర్పిడి చేస్తున్న రైతు సంజీవరెడ్డిని బుధవారం ఆయన కలుసుకున్నారు. ఈ సందర్భంగా నువ్వుల సాగుకు వెచ్చించిన పెట్టుబడి వివరాలను రైతును అడిగి తెలుసుకున్నారు. అనంతరం తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఆశించిన స్థాయిలో నువ్వుల దిగుబడి రాలేదన్నారు. అరకొరగా వచ్చిన దిగుబడికి గిట్టుబాటు ధర లభించక రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రస్తుతం క్వింటా ధర రూ పదివేలు ఉన్నట్లు రైతు చెప్పారని తిరుపాల్ రెడ్డి వెల్లడించారు. గత ఏడాది క్వింటా ధర 13 వేల రూపాయల నుంచి 15వేల వరకు పలికిందన్నారు. ఈ లెక్కన గత ఏడాది పలికిన ధరతో పోల్చుకుంటే రైతులకు నష్టం వస్తుందన్నారు. పైగా సాగుకు వెచ్చిన ఖర్చులు కూడా విపరీతంగా పెరిగాయన్నారు. ఈ స్థితిలో ప్రభుత్వమే నువ్వుల రైతును ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ విషయాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రభుత్వం స్పందించి నువ్వులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### సీతారామ కళ్యాణ మహోత్సవానికి దేవాదాయ శాఖ కమిషనర్ కు

## స్వాగతం పలికినటువంటి జిల్లా కలెక్టర్

**భద్రాచలం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** ఈనెల 6 మరియు 7వ తేదీలలో భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం మహోత్సవాల



వేడుకలకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించడానికి భద్రాచలం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ బుధవారం నాడు కలిసి స్వాగతం పలికారు. శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవమునకు జరుగుతున్న ఏర్పాట్ల గురించి జిల్లా కలెక్టర్ ను దేవదాయ శాఖ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారుల సహకారముతో స్వామివారి కల్యాణ మహోత్సవం పట్టాభిషేకం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కమిషనర్ కు వివరించారు.

### పశువుల నీటితొట్టికి...

## శంకుస్థాపన చేసిన అధికారులు


### టెక్నికల్ అసిస్టెంట్ లు సత్యానంద రెడ్డి, పీటర్



**లింగాల ఏప్రిల్ 02సూర్య న్యూస్:** మండలం లింగాల గ్రామంలో పశువుల నీటి తొట్టి కి అధికారులు బుధవారం శంకుస్థాపన చేశారు. వేసవి కాలంలో పశువులు నీటిని తాగడం కోసం ఉపాధి హామీ పథకం కింద నీటి తొట్టి లు వచ్చాయి.ఇందులో భాగంగా లింగాల గ్రామంలో నీటి తోట్టి కట్టడానికి టిడిపి నాయకుడు సూర్యప్రకాశ్ రెడ్డి, టెంకాయ కొట్టి శంకు స్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ లు సత్యానంద రెడ్డి, పీటర్, ఫీల్డ్ అసిస్టెంట్,రవి తేజ పాల్గొన్నారు.

## అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు సేవాసంఘము ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

**చిలమత్తూరు ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం కోలార్ జిల్లా శ్రీనివాస్ పురం నియోజకవర్గం ల్లో రెండు



రోజులు పాటు వాలీబాల్ టోర్నమెంట్ జరుగుతుందని రాబోవు రోజుల్లో కర్ణాటకలో ఉన్న అన్ని నియోజక వర్గాల్లోఈ లాంటి టోర్న మెంట్ లు జరిపి యువకులకు అండుగా నిలుస్తామంటూ కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ అలాగే కోలార్ జిల్లా అధ్యక్షుడు ఎంపీఎస్ మంజునాథ్ తెలిపారు, ఈ టోర్లమెంట్లో గెలిచిన టీములకి బహుమానం అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని యంతో మంది కీ ఆదర్శం గా తీర్చి దిద్దిన శ్రీనివాస్పురం నియోజకవర్గం తాలూకు అధ్యక్షుడు జగదీష్ మరియు వారి సభ్యులు కీ అనంతరం ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులకు నియోజకవర్గం గన్నెలకు కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల తరపున అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమం లో సంస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మురళి గౌడ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మంజునాథ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కోలార్ జిల్లా అధ్యక్షులు మంజునాథ్, చిక్కబల్లాపూర్ జిల్లా అధ్యక్షులు బుజ్జి నాయక్, చింతామణి తాలూకు అధ్యక్షులు దేవరాజ్, శ్రీనివాస పుర తాలూకు అధ్యక్షులు జగదీష్ వారి టీం శ్రీనివాస్ తాలూకు వీర అభిమాని గాయత్రి ముత్తప్ప, దీప్తి, రఘునాథ్ రెడ్డి, సీనప్ప, శివ, పవన్ కళ్యాణ్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం..!

### మన్మధ రావుతో ప్రభుత్వానికి భారీ నష్టం..!...ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి

**కావలి ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** జిల్లా విద్యుత్ శాఖ ఆదాయానికి అక్రమ మార్గంలో గండి కొడుతున్న ఎ.ఇ.ఇ.మన్మధ రావు పై చర్యలు తీసుకోవడంలో జాప్యం ఎందుకు అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జిల్లాలోని విద్యుత్ శాఖలో రాపూరు లో సామాన్య హెల్పర్ గా విధులు చేపట్టిన సాధారణ వ్యక్తి మన్మధ రావు నేడు డివిజన్ స్థాయి అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనేక రకాలుగా శాఖను దోచుకున్న వైనం విద్యుత్ శాఖలో భారీ సంచలనం సృష్టించింది అని ఆయన పేర్కొన్నారు. శాఖలోని ఉద్యోగులను సహచర సిబ్బందిని ప్రజా నేతలను పక్కదారి పట్టించి కోట్ల రూపాయల దోచుకున్న వైనం పై అవినీతి నిరోధక శాఖ దృష్టి పెట్టాలన్న డిమాండ్లు భారీగా వెల్లినట్టు పేర్కొన్నారు. ఆయన అవినీతి వ్యవహారాల్లో కలిగిరిలో 2010 నుంచి 16 లో దాదాపు 1200 అక్రమ వ్యవసాయ కనెక్షన్ల పేరుతో నాలుగు కోట్ల రూపాయలు స్వాహా చేసినట్టు సమాచారం ఉందని అన్నారు.ఆ తర్వాత 2017 నుంచి సంగం మండలంలో కూడా ఇదే రీతిలో ఆయన దోపిడీ కొనసాగినట్లు ఫిర్యాదులు ఉన్నాయని ఆరోపించారు. బోగోలు లో 93 వర్క్ ఆర్డర్లకు సంభందించి చేసిన అక్రమాలపై రికార్డులు గల్లంతు చేసిన ఘనత కూడా దక్కిందని అన్నారు.



మర్రిపాడు ఎస్.ఎస్ లో ఒక వి సిడి బ్రేకర్ పెట్టకుండానే బిల్లు పంపించి విద్యుత్ శాఖను దోపిడీ చేసినట్లు విచారణ లో తేలగా రికవరీ గా కొంత నగదు కూడా చెల్లించాడని వెంకటేశ్వర్లు ఆరోపించారు. మర్రిపాడు కెనాల్ వద్ద కనెక్షన్ల పేరుతో 10 లక్షల పైగా స్వాహా చేసినట్లు సమాచారం దీనిపై ఫిర్యాదుతో ఉన్నతాధికారులు నివేదికను తయారు చేసి పెట్టగా స్థానిక సబ్ ఇంజనీర్ ను భయాందోళన కు గురిచేసి ఆ రికార్డులన్నీ వర్షంలో తగలబెట్టిన వైనం విద్యుత్ శాఖ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. నెల్లూరు టౌన్ ఈస్ట్ ఒన్ లో ఉండి అపార్ట్మెంట్ లకు ట్రాన్స్ఫుర్లు ఏర్పాటు లో భారీగా దోచుకున్నారని ఆరోపించారు.దగదర్తి ఏర్ పోర్ట్ స్థలంలోని ట్రాన్స్ఫర్ లు అన్నీ నిబంధనలకు విరుద్ధంగా సంగంకు తరలించి సొమ్ము చేసుకున్నార నే ఆరోపణలు ఉన్నాయి అన్నారు. విద్యుత్ శాఖ ఏర్పాట్లపై భారీగా అవినీతికి పాల్పడినట్లు అధికారులు నిర్వహించే రికార్డులు కూడా కాల్చివేసి గల్లంతు చేసిన ఘనత ఈయనకే దక్కింది, విధులు నిర్వహించిన వివిధ ప్రాంతాలలో మెటీరియల్ గల్లంతుతో పాటు పలు కుంభకోణాలకు పాల్పడిన ఈయన ప్రస్తుత పరిస్థితి హోదా చూస్తే విద్యుత్ శాఖ మంత్రి కూడా ఆ విధంగా ఉండటం అనేది జిల్లాలో సిబ్బంది నోళ్ల మీద నానుతోందని వెంకటేశ్వర్లు ఆరోపించారు..ప్రస్తుతం జిల్లాలో ఒకే డివిజన్ లో ఎక్కువ సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఉంటూ అధికార పార్టీ నాయకులకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తూ హవా సాగిస్తున్న ఈయన అవినీతితో జిల్లా విద్యుత్ శాఖ కుదేలవుతున్న విషయంపై రాష్ట్ర ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలతో అనుబంధం సాగిస్తూ వారి పనులను పూర్తి చేస్తూ విద్యుత్ శాఖ అధికారిగా ఈయన చేస్తున్న అవినీతి వ్యవహారాలకు నేటి చంద్రబాబు ప్రభుత్వం అయినా చెక్ పెట్టాలని డిమాండ్ చేశారు. ఈయన అవినీతి వ్యవహారాల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సాక్షాత్తు సి.యమ్.డి సమావేశంలో ఆదేశించినా అమలు కాలేదని మన్మధ రావు వ్యవహారాన్ని విజిలెన్స్ వారు ఏసిబి వెలికి తీసి విద్యుత్ శాఖ ఆదాయానికి గండి పడకుండా చేయాలని, రైతుల వద్ద వసూలు చేసినదంతా కక్కించాలి అని రైతుసంఘం జిల్లా నేత వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

### మున్సిపల్ అత్యవసర సమావేశం ను

## బాయ్ కాట్ చేసిన తెలుగుదేశం కౌన్సిలర్లు

**నంద్యాల టౌన్ ఏప్రిల్ 02 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 19వ తేదీన నంద్యాల లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో



పాల్గొనేందుకు నంద్యాల కు వస్తున్న సందర్భంలో మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఒక కోటి 42 లక్షల 40 వేల రూపాయలు నిధులు సాధారణ నిధులనుండి కేటాయింపు విషయంలో 90 లక్షల రూపాయల వరకు ఖర్చుకు కౌన్సిల్ ఆమోదం తెలుపుతున్నట్లు చైర్మన్ ప్రకటించడంతో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి కౌన్సిల్ తీసుకున్న నిర్ణయం మున్సిపల్ కౌన్సిల్ కు సిగ్గుచేటు అని సాధారణ కౌన్సిల్ సమావేశం లో తీసుకున్నటువంటి నిర్ణయాలు తీసుకోవడం సబబు కాదని తెలుగుదేశం కౌన్సిలర్లు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు.తెలుగుదేశం కౌన్సిలర్లు సభ నుండి నిష్క్రమించిన తర్వాత కౌన్సిల్ సమావేశం యధావిధిగా కొనసాగింది.

### చింతలపూడి నుంచి కాంతంపాలెం వెంకటాపురం మీదుగా

## గణిజర్లకి బస్సు సౌకర్యం కల్పించాలి

**చింతలపూడి ఏప్రిల్ 02 సూర్య న్యూస్** చింతలపూడి మండలం లో శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ప్రజా వేదిక ఏర్పాటు చేసిన సందర్భంగా కలిసిన సిపిఐ మండల కమిటీ




సభ్యులు ఈ సందర్భంగా చింతలపూడి నుంచి కాంతం పాలెం, వెంకటాపురం వెంకటాద్రి గూడెం, మీదుగా గణిజర్లకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గణిజర్ల గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు అటు రాఘవాపురం సత్తుపల్లి వెళ్లాలి అన్న ఇటు చింతలపూడి రావాలన్నా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, వీరితోపాటు గ్రామంలో కూరగాయలు పండించిన చిన్న సన్నకారు రైతులు వాటిని అమ్ముకోవడానికి సత్తుపల్లి చింతలపూడి రావాలంటే అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కావున గనిజర్ల కి బస్సు సౌకర్యం కల్పించాలని, చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ ని కలిసి విన్నవించినట్లు సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు తెలిపారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య, సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, పట్టణ కమిటీ సభ్యులు తాడిగడప మాణిక్యాలరావు తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి పది మూల్యాంకనం

**నంద్యాల ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** జిల్లా లోని ఎస్ డి ఆర్ స్కూల్లో నేటి నుంచి పదవ తరగతి జవాబు పత్రాలను మూల్యాంకనం నిర్వహిస్తున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటినుంచి 9వ తేదీ వరకు మూల్యాంకనం పూర్తి పూర్తిచేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మూల్యాంకనం కోసం 168 చీఫ్ ఎగ్జామినర్లు, 966 మంది సహాయక ఎగ్జామినర్లు, 25 మంది



ప్రత్యేక సహాయకులను నియమించామన్నారు. జిల్లాకు లక్ష 90 వేల జవాబు బత్రాలను కేటాయించారని అన్నారు. మూల్యాంకం కోసం నియమించబడ్డ ఉపాధ్యాయులు నేటి ఉదయం 9 గంటలలోపు ఎస్ డి ఆర్ పాఠశాలకు చేరుకోవాలన్నారు. మూల్యాంకం కోసం ఎస్ డి ఆర్ స్కూల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసినందుకు తెలిపారు.

### చింతలపూడిలో ప్రజా సమస్య పరిష్కార వేదిక నిర్వహించిన

## శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్

**చింతలపూడి ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక




లక్ష్యమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. బుధవారం చింతలపూడి పట్టణంలోని ఆర్అండ్బీ అతిథి గృహంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఏర్పాటు చేసి మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి ఇచ్చిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ తో పాటు తహసిల్దార్,ఎంపీడీవో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 17వ చలో ఇల్లందు

### ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభను విజయవంతం చేయండి...తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ

**మహబూబాబాద్ ఏప్రిల్02 సూర్య న్యూస్:** తుడుందెబ్బ ఆధ్వర్యంలో బయ్యారం మండల కేంద్రంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ అధ్యక్షతన ఏప్రిల్ 17న చలో ఇల్లందు ఎస్టీ వర్గీకరణ బహిరంగ సభ కొరకు కరపత్రాలు విడుదల చేశారు.ఈ కార్యక్రమానికి జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ పాల్గొని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తునటువంటి 30 ఆదివాసి తెగలకు న్యాయం జరగాలంటే ఎస్టీ తెగలు వర్గీకరణ జరుగుతనే ఆదివాసీలు విద్యాపరంగా, ఉద్యోగ,రాజకీయపరంగా అన్ని విధాలుగా అభివృద్ధిలోకి వస్తారని లేనియెడల ఆదివాసీలు అన్ని రకాల ఇబ్బందులు పడుతూ కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.తుడుం దెబ్బ ఏర్పడిన నాటి నుండి ఎస్టీ వర్గీకరణ కోసం దాదాపుగా 29 సంవత్సరాల నుండి నిరంతర పోరాటాలు కొనసాగిస్తున్నదని అందులో భాగంగానే 2024 ఆగస్టు ఒకటో తేదీన దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ,ఎస్టీలకు వర్గీకరణ చేసుకోవచ్చని ఆయా రాష్ట్రాలకు తెలుపుతూ తీర్పునివ్వడం జరిగింది. తుడుం దెబ్బ వెంటనే వరంగల్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి, అందరి యొక్క అభిప్రాయం మేరకు ఎస్టీ వర్గీకరణ కోసం కమిషన్ నియమించాలని ఒక డిమాండ్ తో ముందుకెళ్లాలని తీర్మానం చేసుకోవడం జరిగింది.వెంటనే హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కూడా వర్గీకరణ కోసం రౌండ్ టేబుల్




సమావేశం ఏర్పాటు చేసి అక్కడ కూడా వర్గీకరణకి తీర్మానం చేసుకోవడం జరిగింది.అందుకని అన్ని తెగలకు న్యాయం జరగాలంటే ఎస్టీ తెగలలో వర్గీకరణ జరగవలసిందే అని తుడుందెబ్బ తరపున డిమాండ్ చేస్తున్నాం.లంబాడీలు,ఆదివాసీల ఈ వర్గీకరణ సమస్య ఇంకా సుధీర్ఘ కాలం కొనసాగితే ఆదివాసీలు అన్ని విధాలుగా నష్టపోతారని విద్యా,ఉద్యోగాలు,రాజకీయ రంగాలతో పాటు భూములు కూడా కోల్పోయి నష్టపోతారని గుర్తించడం జరిగింది.అందుకని పోరాటంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాన్ని,మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసుకొని అన్ని జిల్లాల్లో సదస్సులు ఏర్పాటు చేసి, రాష్ట్ర వ్యాప్తంగా ఎటునాగారంలో సదస్సు ఏర్పాటు చేసుకొని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్టీ వర్గీకరణ కమిషన్ వేయాలని ప్రధానమైన డిమాండ్ తో ఇల్లందులో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతోందని,ఈ బహిరంగ సభ విజయవంతం కావడానికి బయ్యారం మండల కేంద్రంలో అన్ని గ్రామపంచాయతీలతో పాటుగా అన్ని గ్రామాల నుండి ఇంటికి ఒక మనిషి ఆడ మగ తేడా లేకుండా ఉద్యోగస్తులు,విద్యార్థులు, యువకులు,కార్మికులు,రైతులు అందరూ ప్రతి గ్రామం నుండి దొర-పాటేళ్ళు,యువత, పెద్దమనుషులు కూర్చొని ఒక తీర్మానం చేసుకొని ప్రతి గ్రామం నుండి ట్రాక్టర్ల ద్వారా, ట్రాలీల ద్వారా గాని, బైకుల ద్వారా గాని,డీసీఎంల ద్వారా గాని,అందరు కదిలి వచ్చే విధంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నయ్య, సూర్ణపాక వెంకటరత్నం మహబూబాద్ జిల్లా అధ్యక్షులు,చీమల శివకుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి, చీమల గోపాల్ జిల్లా ఉపాధ్యక్షులు, కొమరం శేషయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

### స్వంత గూటికి చేరిన తెలుగుదేశం పార్టీ...

## మాజీ ఎంపీపీ గజ్జహళ్లి సిద్దప్ప

**హొళగుంద ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ,మాజీ మండల కన్వీనర్ అయిన గెజ్జహళ్లి సిద్దప్ప బుధవారం ఆలూరు టిడిపి కార్యాలయంలో ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ సమక్షంలో పెద్దఎత్తున అనుచర గణంతో కలిసి తమ స్వంత గూడైన తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కొన్నారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు గెజ్జహళ్లి సిద్దప్ప పార్టీ కొరకు విశిష్ట సేవలను అందించారని వారి పునః ఆగమనం తెలుగుదేశం పార్టీకి మరింత బలాన్ని చేకూర్చిందని తెలిపారు.నేడు రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ అధినేత గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సువర్ణ పాలన ప్రజల మన్ననలను పొందుతూ సంక్షేమ పారదర్శకతలతో రాష్ట్ర ప్రజానికానికి మరింత చేరువవు తుందన్నారు.అలాగే తన స్వంత మండలమైన హొళగుందలో టిడిపి బలోపేతానికి ప్రత్యేక చొరవ చూపుతామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య, సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున, తోక వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కూడ్లూర్ ఈరప్ప,నాయకులు ఐకల్ అయ్యప్ప,దమ్మూల తిక్కస్వామీ,కన్నయ్య,చాకలి భద్రి,మంగలి సంజీవ్,కొరివి సాయిబెష్,తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పగడాల ప్రవీణ్ మృతి పై శాంతి ర్యాలీ

**యాడికి ఏప్రిల్ 02 సూర్య న్యూస్** మండలంలో పాస్టర్స్ మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో రెవరెండ్ పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణానికి సంతాపముగా మండలంలో శాంతి ర్యాలీ స్థానిక పాత పోలీస్ స్టేషన్ దగ్గర నుండి బైబిల్ మిషన్ చర్చి వరకు భారీ ఎత్తున క్రైస్తవులంతా ఐక్యత కలిగి ప్రార్థనలతో ప్రారంభించి కొంతమంది సేవకుల ద్వారా సందేశాన్ని అందించి పగడాల ప్రవీణ్ భార్య పిల్లల వారి కుటుంబము నిమిత్తమై కొంతమంది పాస్టర్లు ప్రత్యేకమైన ప్రార్ధనలు చేశారు.చివరిగా ప్రార్థన ఆశీర్వాదాలతో శాంతి ర్యాలీని ముగించారు యాడికి పాస్టర్స్ రెవరెండ్ బి సోలోమోన్, జాన్ సుధాకర్, రంగారావు, మత్తయ్య, జాన్ మోసే, పౌలు, సుధాకర్, ఏసన్న, అనిల్ జాషువా, చార్లెస్, బెన్నయ్య, పౌలు, ఫిలిప్పు, ప్రవీణ్ కుమార్, సుధాకర్, ఈటె ప్రసాద్ యాడికి లోని క్రైస్తవులందరూ భారీ ఎత్తున శాంతి ర్యాలీలో పాల్గొని ఘన నివాళి అర్పించి తమ యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు.





## భవిత సెంటర్లో ఆటిజం డే

**జగ్గయ్యపేట ఏప్రిల్02 సూర్య న్యూస్ :** ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట భవిత సెంటర్ – మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారామపురంలో తల్లితండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివరాం నాయక్ మాట్లాడుతూ ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏ ఎస్ డీ)ఉన్నవారు సామాజికంగా ఇతరులతో సంబంధాలను ఏర్పరచుకోవడంలో, కమ్యూనికేట్ చేయడంలో మరియు కొన్ని రకాల ప్రవర్తనలు పునరావృతం చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఇతరుల భావాలను అర్థం చేసుకోలేకపోవడం, ఇతరులతో ఆడుకోవడం లేదా సంభాషించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, ప్రత్యేక శిక్షణ ద్వారా వారిలోని ఇబ్బందులను అధిగమించవచ్చునని సూచించారు.ఈ సందర్భంగా సహిత విద్య వనరుల ఉపాధ్యాయులు డి ఉదయలక్ష్మి,డి జానకి మాట్లాడుతూ అలాంటి పిల్లలకు జగ్గయ్యపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉన్న భవితా సెంటర్ ను ఉపయోగించుకొని ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం తల్లిదండ్రులతో కలిసి పట్టణంలోని పలు ప్రాంతాలలో ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలుగల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




### ఆలూరు నియోజకవర్గ సమస్యలను

## పరిష్కరించండి

**బిటి.నాయుడు ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరైన బెంగుళూరు కిషోర్**

**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా బిటి.నాయుడు అమరావతి శాసనసభ మరియు శాసనమండలి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ఆలూరు సర్పంచ్ సోదరుడు జిల్లా అధికార ప్రతినిధి బెంగళూరు కిషోర్ హాజరయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్ర మంత్రివర్యులు మరియు కర్నూలు జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కరెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. వారితో కలిసి ఆలూరు నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఆలూరులో ముఖ్యంగా వేదవతి,నగరడోన రిజర్వాయర్లను వెంటనే నిర్మించి నియోజకవర్గంలో రైతన్నల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.



## సుజనా మిత్ర కార్యాలయ ప్రారంభం

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్02 సూర్య న్యూస్** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ కార్యాలయం నందు సుజనా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సుజనా మిత్ర ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ,ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను,విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంగవీటి రాధాకృష్ణ,,బీజేపీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ పలువురు కూటమి నాయకులు, విజయవాడ కార్పొరేటర్లు పాల్గొన్నారు.




### సీతారాముల కల్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి

# ఆటంకాలు కలగకుండా చూడాలి: జిల్లా కలెక్టర్

**భద్రాచలం ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి భద్రాచలానికి పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని శాఖల అధికారులు వారికి అప్పగించిన పనులను బాధ్యతగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్ అన్నారు. బుధవారం నాడు భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు విజయవంతం అవ్వడానికి సంబంధిత శాఖల అధికారుల తరఫున జరుగుతున్న ఏర్పాట్లపై శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత వైభవోపేతంగా ఎక్కడా లేని విధంగా సీతారాముల వారి కళ్యాణం జరిగేటువంటి పవిత్ర స్థలం మన భద్రాచలం పుణ్యక్షేత్రమని అన్నారు.ఈ క్షేత్రంలో కొన్ని దశాబ్దాల తరబడి సీతారాముల వారి కళ్యాణం ఆనవాయితీగా జరుగుతున్నదని తెలిపారు. కళ్యాణమహోత్సవాన్ని ప్రత్యేకంగా కానీ పరోక్షంగా వీక్షించిన భక్తులకు ఎంతో పుణ్యం వస్తుందని వేదాల్లో చెప్పడం జరిగిందని అన్నారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చే అవకాశం ఉన్నందున పూర్తి స్థాయిలో భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మంచినీరు, చలువ పందిళ్లు, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఫాగ్ లిస్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు కళ్యాణ వేడుకలు వీక్షించేందుకు 26 సెక్టార్లు ఏర్పాటుతో పాటు ప్రతి సెక్టార్ లో ఎల్ ఈ డి టివిలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కల్యాణ వేడుకలకు విచ్చేయు భక్తులకు స్వామి వారి కళ్యాణ వేడుకలు వీక్షించి జన్మ జన్మల పుణ్యాన్ని పొందేలా అధికారులు కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాన్ని పురస్కరించుకొని దేవస్థానం తరఫున మార్చి 30 నుండి ఏప్రిల్ 12 వ తారీకు వరకు బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనాయని, కళ్యాణం జరిగే ముందు రోజు స్వామివారి






ఎదుర్కోళ్ల కార్యక్రమం ఉంటుందని, భక్తుల సౌకర్యార్థం 75% ఆన్లైన్లో టికెట్లు అందుబాటులో ఉంచామని, భక్తులకు లడ్డు ప్రసాదంతో పాటు మహా ప్రసాదం కూడా అందించడానికి ప్రణాళికలు రూపొందించామని, తలంబ్రాల కౌంటర్లు 80 వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఆర్టీసీ బస్సులో భక్తులకు కేజీ చొప్పున తలంబ్రాలు అందిస్తున్నామని, సేవల ద్వారా ఆర్టీసీ, పోస్ట్ ఆఫీస్ ద్వారా బుక్ చేసుకున్న వారికి ఇండియన్ ప్రకారం అందిస్తామని అన్నారు. సీఎం రాక కోసం మూడు హెలిప్యాడ్లను సిద్ధం చేస్తున్నామని ఆర్డబ్ల్యూఎస్ మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా అక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, కళ్యాణం మరియు పట్టాభిషేకం జరిగే రెండు రోజులు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని, జనరేటర్ ను కూడా మిథిలా స్టేడియంలో అందుబాటులో ఉంచుకుంటున్నామని, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా భక్తులకు, పార్కింగ్ ఏరియాలలో మరియు సెక్టార్లలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నామని, గ్రామపంచాయతీ ద్వారా శానిటేషన్ తో పాటు భద్రాచలంలోని 25 పాయింట్లు మంచినీటి సౌకర్యంతో పాటు, 15చోట్ల 162 టాయిలెట్లు, మూడు మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశామని, 560 మంది సిబ్బంది అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేశామని, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాల్స్, 20 మంది గజ ఈతగాళ్లను, రిస్క్ బోట్స్ 15, గోదావరిలో ప్రమాద సూచికలను ఏర్పాట్లు చేసి ప్రజలు ఎవ్వరు గోదావరి లోపల వెళ్లకుండా ప్రత్యేక నిగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా భద్రాచలం పట్టణంలోని ముఖ్యమైన కూడళ్లలో కళ్యాణం జరుగు ప్రదేశాలలో ఆరు ఫైరింజన్లు ఏర్పాట్లు చేస్తున్నామని, వైద్య ఆరోగ్య శాఖ ద్వారా భద్రాచలం, పర్ణశాల, హెలిపాడ్, వాహనాల పార్కింగ్ స్థలాలలో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు,05 అంబులెన్సులు,30 మంది ఫీల్డ్ స్టాఫ్, ఏరియా ఆసుపత్రిలో ప్రత్యేక వార్డు ఐసీయూ 24 గంటలు పని చేసే అంబులెన్స్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్లు అన్ని జబ్బులకు మందులు అందుబాటులో ఉంచుతున్నామని, ఎక్సైజ్ శాఖ ద్వారా 6, 7 తేదీలలో బార్ షాపులు మరియు బెల్టు షాపులు అన్నింటిని క్లోజ్ చేస్తామని, నాలుగు చోట్ల మొబైల్ చెక్పోస్టులు ఏర్పాటు చేసి గట్టిగా పెడుతున్నామని అన్నారు. అధికారులు భక్తులు మాత్రమే స్వామి వారి కళ్యాణం వీక్షించే విధంగా చూడాలని, కుటుంబ సభ్యులకు గానీ, బంధువులకు గాని ప్రాధాన్యత ఇవ్వకూడదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జేసి వేణుగోపాల్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి మరియు వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సమస్యలను పరిష్కరించడమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

**: ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్**

**ఏలూరు ఏప్రిల్ 02 సూర్య న్యూస్.** సమస్యల పరిష్కారమే ప్రజా వేదిక లక్ష్యమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. బుధవారం చింతలపూడి పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలించి సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే, ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ఏర్పాటు చేసి మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని, పరిష్కరించే విధంగా అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరిగిందని, ప్రజల నుంచి వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి ఇచ్చిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ప్రతి అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక పనిచేస్తుందని ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ తో పాటు తాసిల్దార్ ఎంపీడీవో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు ప్రారంభం

**పులివెందుల ఏప్రిల్02సూర్య న్యూస్:** స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం చే గత 16 సంవత్సరాలు గా పాలిసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశ పరీక్షల కొరకు నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ అడ్మిషన్ లు బుధవారం రవణప్ప సత్రం పాఠశాలలో ప్రారంభమయ్యాయి అని ఈ అవకాశాన్ని 10 వ తరగతి పరీక్షలు రాసిన గ్రామీణ,పట్టణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సుబ్బారెడ్డి, క్రిష్ణారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,విజయానందన్ రెడ్డి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు లు కోరారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్, గంగా వరప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. బుధవారం జగ్గయ్యపేట పట్టణంలో ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు వినతులు అందజేశారు. ప్రధానంగా తాగునీటి సమస్య, వీధి లైట్లు, కరెంటు పోల్స్, కుక్కలు, కోతుల బెడద, రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్జీలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న గత వైసిపి పాలనలో పరిష్కారం కానీ ఎన్నో రెవెన్యూ సమస్యలతో ప్రజలు నేటికీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని, రెవెన్యూ అధికారులు ఎక్కడా కూడా అలసత్వం వహించకుండా తక్షణమే సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని సూచించారు. ప్రజా దర్బారు నందు వచ్చే ఫిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## కేజీబీవీ లో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోండి

**చిప్పగిరి కేజీబీవీ ప్రిన్సిపల్ సౌజన్య**

**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 02 సూర్య న్యూస్** మండల కేంద్రమైన చిప్పగిరి లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చేరేందుకు బాలికలు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని చిప్పగిరి కేజీబీవీ ప్రిన్సిపల్ సౌజన్య తెలిపారు. బుధవారం ప్రిన్సిపల్ సౌజన్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేజీబీవీలో ఆరవ తరగతికి సంబంధించిన 40 సీట్లు కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 11 వరకు దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరిగడువు ఉందన్నారు. ఆరవ తరగతికి 40 సీట్లు ఉంటాయన్నారు. మిగతా తరగతులలో ఖాళీగా ఉన్న వాటిని కూడా పూర్తి చేస్తామన్నారు. ఈ అవకాశమును కింద స్థాయి బాలికలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేజీబీవీ పాఠశాలలో బాలికలకు అన్ని ఏర్పాట్లు ను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. చదువుపై శ్రద్ధ ఉన్న బాలికలు అందరూ కూడా కేజీబీవీ లో చదివి మంచి ఉత్తీర్ణత సాధించుటకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పిస్తుందన్నారు.వివరాలకు కేజీబీవీ సిబ్బందిని సంప్రదించవచ్చు అన్నారు. ఎంపికైన బాలికల జాబితా ఏప్రిల్ 21న జిల్లా అధికారులు విడుదల చేస్తారన్నారు , ఎంపికైన బాలికలకు మొబైల్ కాల్స్ లేదా మెసేజ్ ద్వారా సమాచారాన్ని అందజేస్తామన్నారు. కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రాథమిక పాఠశాలల పునర్వ్యవస్థీకరణలో చదువు నేర్పించడం...

# విద్యార్థులకు మంచి భవిష్యత్తు - జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**కృష్ణా/మచిలీపట్నం బ్యూరో ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** పామర్రు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన పెదపారుపూడి లో మహేశ్వరాపురం, భూషణ గుల్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి జిల్లా కలెక్టర్ పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వేసే పునాది బాగుండాలని, అదే వారి మంచి భవిష్యత్తుకు దారి చూపుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు చాలా తెలివైన వారని, ఉపాధ్యాయ పరీక్షల్లో సరిగా రాయలేని వారు, తప్పిపోయిన వారు ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతుంటారన్నారు.అయితే ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మంచి మార్కులు వస్తుంటాయని అది ఎందుకు జరుగుతుందో తెలుసా అని ప్రశ్నిస్తూ అక్కడ ప్రతి ఒక్క తరగతికి ఒక ఉపాధ్యాయుడు చదువు చెప్పడం వల్ల విద్యార్థులు చదువు బాగా నేర్చుకునే అవకాశం కలిగిందన్నారు. అదే పద్ధతిలో ప్రభుత్వ పాఠశాలల్లో 1,2 తరగతులు ఉన్న పాఠశాలను ఎక్కడికక్కడ ఏ మార్పు చేయకుండా అలాగే ఉంచడం జరుగుతుందని, 3,4,5 తరగతులను సమీపంలో ఉన్న ఇంకొక ప్రాథమిక పాఠశాలకు మార్చడం వలన అక్కడ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఎక్కువ సమయం కేటాయించి శ్రద్ధతో చదువు చెప్పే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం ఒకే చోట ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతులు ఇద్దరు ఉపాధ్యాయులే ఉంటారని, 1, 2 తరగతులకు ఒక ఉపాధ్యాయుడు, మూడు నాలుగు ఐదు తరగతులకు ఇంకొక ఉపాధ్యాయుడు చదువు చెప్పడం వలన విద్యార్థులకు ఏమి చదువుకుంటున్నామో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటారని, వివరించారు. ఏది ఏమైనప్పటికీ తల్లిదండ్రుల నిర్ణయం మేరకే పాఠశాల తరగతులు మార్చడం జరుగుతుందని, వారి అంగీకారం లేకుంటే తరగతులు మార్చడం జరగదని స్పష్టం చేశారు.పిల్లలు బాగా చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని ప్రతి ఒక్క తల్లిదండ్రి ఆ దిశగా ఒకసారి ఆలోచించాలని కలెక్టర్ వారిని కోరారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిఇఓ వివిజే రామారావు,గుడివాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, ఎంఈఓ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.





## భక్తుల కొరకై కూల్ పెయింట్



**మహానంది ఏప్రిల్0 2 సూర్య న్యూస్** మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులు ఎండవేడిమికి ఇబ్బందులు పడకుండా కూల్ పెయింట్ ను ఏర్పాటు చేశారు. బుధవారం మహానంది ఈ ఓ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఏ ఈ శ్రీనివాసులు ఆలయం ముందు భాగంలో పనులు పూర్తి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు అధిక సంఖ్యలో ఉండడం వలన మహానందికి వచ్చే భక్తులు దర్శనానికి పోయే దారిలో భక్తుల కాళ్లు కాలకుండా కూల్ పెయింట్ వేయడం జరిగిందన్నారు.

### జగనన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపిన

## వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ వింగ్ కో ఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి

**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** వైఎస్సార్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ను తాడేపల్లి పార్టీ కార్యాలయంలో స్వయంగా



కలసి వైఎస్సార్సీపీ ఎన్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ పదవిని ఇవ్వడం పట్ల ఆలూరు సాంబ శివారెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎన్.ఆర్.ఐ వింగ్ కో-ఆర్డినేటర్ సాంబశివారెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభమైన తొలి రోజు నుండిజగనన్న నాయకత్వంపై నమ్మకం పెట్టుకుని నిరంతరంగా పార్టీ కార్యాచరణలో పాల్గొంటూ అంకితభావంతో పనిచేశానన్నారు. తన రాజకీయ జీవితం మొత్తాన్ని జగనన్న ప్రజా సంక్షేమ దిశలో సాగించిన పోరాటానికి అంకితం చేశానని ఈ బాధ్యత నాకు పెద్ద గౌరవంగా అలాగే కొత్త బాధ్యతగా భావిస్తున్నాను అన్నారు అదేవిధంగా ఇప్పుడు ఎన్.ఆర్.ఐ వింగ్ బాధ్యతను తీసుకున్న తరువాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ అభిమానులను ఒకే తాటి పైకి తీసుకురావడానికి అదే నిబద్ధతతో కష్టపడి పని చేస్తానని తెలిపారు.

### ప్రభుత్వ ఆసుపత్రులలో వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా

## చర్యలు తీసుకుంటాం...

మెడికల్ ఆఫీసర్ రోహినాథ్

**అనంతపురం/ సింగనమల ఏప్రిల్ 02సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులలో 100 శాతం సాధన డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకుంటామని సీహెచ్ సీ వైద్య అధికారి



డాక్టర్ రోహినాథ్ తెలియజేశారు. శింగనమల సీహెచ్ సీ వైద్యశాలలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ రోహానాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఓపీలు, మాతా శిశు సేవలు పెంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు రెగ్యులర్గా పరీక్షలు నిర్వహించి వంద శాతం సాధారణ డెలివరీలు జరిగేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి చెకప్, ప్రపవాలు ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలని ఇందుకు గాను క్షేత్రస్థాయిలో తరిమెల పీహెచ్ సీ వైద్యఅధికారి డాక్టర్ శంకర్ నాయక్ మరియు డాక్టర్లు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.ప్రతి గర్భిణి మహిళలకు ప్రతి సోమ,శుక్రవారాలు రెండు రోజులు పరీక్షలు అందుబాటులోకి తీసుకవస్తామని తెలియజేశారు.మండలంలో మాత శిశు సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్ష లు,100 శాతం సాధారణ కాన్పులు,వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పూర్తిగా సాధిస్తామని తెలిపారు.

### సిఐటియు జాతీయ కమిటీ సభ్యుడిగా

## ముత్యాల సుమన్

**పినపాక ఏప్రిల్ 02 సూర్య న్యూస్** సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జాతీయ కమిటీ సభ్యుడిగా ముత్యాల సుమన్ ను జాతీయ మహాసభ




ఎన్నుకున్నది. జార?ండ్ రాష్ట్రంలో రాంచి పట్టణంలో11 జాతీయ మహాసభలు జరిగాయి. మహాసభలో నూతన కమిటీ నీ మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. జాతీయస్థాయిలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ కు అతి చిన్న వయసులో జాతీయ కమిటీ సభ్యుడిగా ఎన్నికైనాడు సుమన్.సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో అకౌంట్ సెక్షన్ లో పనిచేస్తూ ఉంటారు.ఈ సందర్భంగా బ్రాంచి కమిటీ హర్షం వ్యక్తం చేసింది.కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు యువత ముందుకు రావాలని సుమన్ పిలుపునిచ్చారు.

### ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని

## డిఈఓ వినతి : ఏపీఎస్ఎఫ్

జిల్లా ప్రధాన కార్యదర్శి బండి శివ

**ధర్మవరం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** పట్టణం లో ఉన్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థలు యశోద స్కూల్, కాకతీయ స్కూల్, జీవానంద స్కూల్, సాధన స్కూల్, ఈ అకామినేషన్



పూర్తి కాకముందే తొమ్మిదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని,విద్యార్థులకు పదో క్లాస్ పాటలను బోధిస్తున్నారు అలాగే ఇప్పుడు ఇంకా పదో తరగతి పరీక్షలు జరుగుతున్న ట్లుగానే 9వ తరగతి చదువు తున్న విద్యార్థిని ,విద్యార్థులకు పదో తరగతి క్లాసులు జూనియర్ టెన్త్ బోధిస్తున్నారు .ప్రైవేటు విద్యాసంస్థల్లో ర్యాంకుల కోసం విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యం గురించి ఆలోచించకుండా ప్రైవేటు విద్యాసంస్థలు ర్యాంకుల కోసం పోటీ పడుతున్నాయి. ఆ ప్రైవేట్ స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్ గా డిమాండ్ చేస్తున్నాము అంతేకాకుండా గవర్నమెంట్ నియమ నిబంధనలు తొక్కుతూ గవర్నమెంట్ రూల్స్ ఎటువంటి పట్టించుకోకుండా ప్రైవేట్ విద్యా సంస్థలు వాళ్ళు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారు. తక్షణమే ప్రైవేట్ స్కూల్లో పైన చర్యలు తీసుకోవాలి ఉపేంద్ర, మహేష్, తదితరులు పాలొగొన్నారు.

### హార్టికల్చర్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని

## పట్టణంలో కరపత్రాలు విడుదల

**రాయదుర్గం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్గా ప్రకటించింది. వెనుకబడిన, కరువు పీడిత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురము జిల్లాలో మామిడి, అరటి, చీనీ, బత్తాయి, దానిమ్మ, టమాట, మిర్చి, కూరగాయలు, పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉన్నది. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు, కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువైనాయి. పండించిన పంటలకు మద్దతు ధరలు లేవు. పంట ఉత్పత్తులు నిల్వ చేసుకునేందుకు కోల్ట్ స్టోరేజ్లు, గోడౌను వసతులు మృగ్యం, ప్రాసెసింగ్ యూనిట్లు మరియు అమరెంద్ర పరిశ్రమలు స్థాపన జరగాల్సి ఉన్నది. సంచించిన్న వంటలు ధరలు పొందడానికి ఇతర ప్రాంతాలకు పంపడానికి రవాణా సౌకర్యం లేదు. ఎగుమతులు చేయడానికి సరైన రవాణా లేదు. 90శాతం వరకు సబ్సిడితో మైక్రో ఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికి 800 అడుగుల వరకు ఉచితంగా వేయ్యాలి. ప్రతి గ్రామంలో రైతు సేవ కేంద్రాలకు అనుబంధంగా గోల్డ్ స్టోరేజ్ నిర్మాణం జరగాలి. ఊరు పంటలు వేసుకునేందుకు వీలుగా భూసార పరీక్షలు మరియు బోరుబావి ఉన్న రైతులకు నీటిసారపర నిర్వహించి ఉచిత పత్రాలు అందించాలి. చిన్న, సన్నకారు, పేద రైతులకు కూరగాయ పంటలు విత్తనాలు 75 శాతం సబ్సిడీపై ఇవ్వాలి. పండ్ల తోటల పెంపకంలో కొమ్మ కత్తిరింపుల కొరకు కత్తెర్లు, పూనింగ్. మరియు చిక్కాలు అందించాలి. కూరగాయ



పంటల విస్తరణలో భాగంగా శాశ్వత పందిర్లు మరియు తాలా పందిర్లకు 75 శాతం రాయితీ ఇవ్వాలనీ తెలియజేశారు ఉద్యాన పంటల సాగులో మేలైన నీటి యాజమాన్యం కొరకు నీటి కుంటలు విస్తారంగా త్రవ్వుకునేం వీలు కల్పించాలి. రాబోయే వేసవి, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా పంటలను బతికించుకునేందుకు ట్యాం పైపులను వినియోగించి నీటి సరఫరాకు అవసరమైన నిధులు విడుదల చెయ్యాలి. ఉద్యాన యాంత్రీక పథకం ద్వారా పవర్ టిల్లర్, పవర్ వీడర్లు, బ్రెష్ కట్టర్లు, తైవాన్ స్ప్రేయర్లు, బ్యాటరీ (స్ప్రేయర్లు, ట్రా మౌంటెడ్ స్ప్రేయర్లు 75 శాతం సబ్సిడీ తో అవసరమైన రైతులందరికీ అందించాలి. ఆధునిక పద్ధతి కూరగాయలు మరియు పూల సాగును ప్రోత్సహించేందుకు పాలీహౌస్లు మరియు ఇన్సెక్టతో కూడిన నర్సరీ పెంచుకునేందుకు అవకాశం కల్పించాలి. పంట కోతల అనంతరం కూరగాయలు, పండ్ల గ్రేడింగ్ మరియు నిల్వ చేసుకునేందుకు వీలుగా 75 శాతం సబ్సిడీపై ప్యాక్సు, శిల్పాలిన్ పట్యలు, ప్లాస్టిక్ ప్రొ అందించాలి. వ్యవసాయరంగానికి పంటల భీమా పథకాన్ని అనుసంధానించాలనీ కోరారు తమలపాకు తోటు పెంచుకునేందుకు అవసరమైన అవిశ విత్తనాలు సబ్సిడీపై అందించాలి. రిజర్వుబ్యాంకు ఆదేశాల ప్రకారం స్కేల్ ఆఫ్ ఫైనాన్సు అనుసరించి రైతాంగానికి పావలా బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలి. కూరగాయలు, పూలు, పండ్లు తదితర ఉద్యాన పంటలన్నిం మద్దతు ధరలు నిర్ణయించాలి. మామిడి, అరటి, మిర్చి, జీడిమామిడి పంటలకు ప్రత్యేక బోర్డులు ఏరా చేసి అమ్మకాలు, కొనుగోళ్ళ ప్రక్రియ బోర్డుల ద్వారానే నిర్వహించాలి.రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతుల సమస్యలను చర్చించేందుకు అన్ని జిల్లాల నుండి రైతులు సదస్సుకు హాజరు కానున్నారు. సమస్యల పరిష్కారం దిశగా నదస్సులో తీర్మానించే అంశాలను కేంద్ర, ప్రభుత్వాల దృష్టికి తేవాల్సి ఉన్నది. అన్నీ తెలియజేశారు అందుకోసం ఏప్రిల్ 8'మంగళవారం'న అనంతపురములో ఉద్యాన రైతుల సదస్సులో రైతాంగం పెద్దసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ అనంతరం జిల్లా అధ్యక్షులు కోట్రేష్ తాలూక ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామి సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న గాంధీనగర్ కాలనీ శాఖ రుద్ర రమంజి తదితరుల పాల్గొన్నారు.

### వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా....

## ముస్లింల ధర్నా

**హొళగుంద ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యాంగ విరుద్ధంగా బిల్లును ప్రవేశపెట్టడంపై వ్యతిరేకంగా హొళగుంద



బస్టాండ్ లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నాలో ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ హామీద్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావే శంలో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమైన వక్ఫ్ సవరణ చట్టం బిల్లును ప్రవేశపెట్టింది. కావున ప్రతి ఒక్కరూ ఈ బిల్లును వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.వెంటనే వక్ఫ్ బిల్లును ఆపకపోతే, బిల్ కు మద్దతు ఇచ్చిన ఏపి సీఎం చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సెక్యులర్ ముసుగులో అధికారంలోకి వచ్చి ముస్లిం సమాజానికి నమ్మక ద్రోహం చేశారని అన్నారు.పార్లమెంట్ లో బిల్లు పాస్ అయితే రానున్న రోజుల్లో ఒక్క ముస్లిం ఓటు కూడా ఎన్డీఏకు పడకుండా నిరంతరం కృషి చేస్తుందని సైపుల్ల తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి “నారా చంద్రబాబు నాయుడు రాజ్యాంగ విరుద్ధమైన ఈ బిల్లు ను వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి దాహార్తి తీర్చడమే లక్ష్యం

### తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు





**రాయలసీమ కోఆర్డినేటర్ ఏప్రిల్ 02 సూర్య న్యూస్** త్రాగునీటి దాహార్తిని తీర్చడమే ముఖ్య లక్షమని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ త్రాగునీటి దాహార్తి తీర్చడమే తమ యొక్క కర్తవ్యం అన్నారు. ఎండలు ఎక్కువ కావడంతో కార్యాలయానికి వచ్చిన ప్రజలు తాగునీటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, మండల సీనియర్ సర్వేయర్ నారాయణ, జూనియర్ అసిస్టెంట్ ఈరన్న, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

### అటెండర్ షరీఫ్ కు ఘనంగా...

## పదవీవిరమణ సన్మానం

**ఉత్తమ ఉద్యోగి అటెండర్ షరీఫ్ సేవలు ప్రశంసనీయం**

**లింగాల హైస్కూల్ హెడ్మాస్టర్ సాతుపాటి ప్రసాద్**

**లింగాల ఏప్రిల్ 02సూర్య న్యూస్:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి వ్యక్తి, ఏదో ఒకనాడు ఉద్యోగ విరమణ చేయవలసిందేనని, కానీ తాను పనిచేసిన కార్యాలయంలో ఆఉద్యోగి చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని, 43 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యోగ ప్రస్థానంలో సింహాద్రిపురం, వెలిదండ్ల లింగాల హైస్కూళ్లలో ఎంతో ఓర్పుతో, నేర్పుతో విశేషసేవలు అందించిన మహమ్మద్



షరీఫ్ సాహెబ్ చిరస్మరణీయుడని, పదవీవిరమణ అనంతరం ఆయనశేషజీవితం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో సాగిపోవాలని ఆకాంక్షిస్తున్నట్లు లింగాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాతుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. లింగాల హైస్కూల్లో అటెండర్ గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఆఫీస్ సబార్డినేట్ మహమ్మద్ షరీఫ్ దంపతులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జ్ఞాపిక అందజేసి, పూలమాల వేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు మేళతాళాలతో ఘనంగా ఆయన ఇంటివరకు తీసుకువెళ్లి వీడ్కోలు పలికారు. అనంతరం విద్యార్థులకు విందుభోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ప్రసాద్, ఉపాధ్యాయులు రమేష్ రెడ్డి, కృష్ణమోహన్, సురేష్ రెడ్డి, రఘునాథ రెడ్డి, బాబయ్య, షరీఫ్, కుటుంబ సభ్యులు మస్తాన్ భాష, రియాజ్ ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రీ సర్వేకు సహకరించండి -తాహాశిల్దార్

**చౌడేపల్లి ఫిబ్రవరి 02సూర్య న్యూస్ :** మండలం లోని లద్దిగం రెవిన్యూ పరిధిలో జరుగుతున్న రీ సర్వే చేయుచున్న భూములు సరిహద్దులకు రైతులు దగ్గరుండి తగిన పత్రాలు చూపించి



సరిహద్దులు చూసుకోవాలని, రైతులు రెవిన్యూ సిబ్బందికి సహకరించాలని తాహాశిల్దార్ హనుమంతు తెలియజేశారు.

### వేసవి కాలంలో పశువులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు...

## 300 పశువుల నీటి తొట్టెల నిర్మాణం

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** వేసవి కాలంలో పశువులు,మూగ జీవాల దాహార్తి తీర్చేందుకు 300 పశువుల నీటి తొట్టెలను నిర్మించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.బుధవారం కర్నూలు మండలం దిన్నెదేవరపాడు గ్రామ శివార్లలో పశువుల నీటి తొట్టె నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామాల్లో పశువులు, గొర్రెలు,మేకలు తదితర మూగ జీవాలకు తాగునీటి కోసం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నీటి తొట్టె లను నిర్మించడం జరుగుతోందని, ఇందులో భాగంగా జిల్లాలో 300 నీటి తొట్టెల నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు..ఒక్కొక్క నీటి తొట్టె కు



34 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఉపాధి హామీ నిధులతో వీటిని నిర్మించడం జరుగుతోందని, ఏప్రిల్ 10 వ తేది లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా వేసవిలో వీటిని సంపూర్ణంగా వినియోగించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డ్వామా పిడిని ఆదేశించారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు, నీటి సంరక్షణ పనులతో పాటు వేసవి కాలంలో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పశువుల దాహం తీర్చడానికి ప్రభుత్వం నీటి తొట్టె లను ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి వెంకట రమణయ్య, కర్నూల్ రూరల్ తహసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య



## బదలీపై వెళ్ళిన అధికారులకు

# ఘనంగా సన్మానం

**నందవరం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** మండలంలో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న,ఈసి నూర్జహాన్ , టెక్నికల్ అసిస్టెంట్ సువర్ణ, కంప్యూటర్ ఆపరేటర్ లు వీణ, ప్రశాంతి,నలుగురు అధికారుల కు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏపిఓ శ్రీనివాసులు, ఈఓపీఆర్డి సందీప్,ఉపాధి హామీ సిబ్బంది, టిఏ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు బదిలీపై వెళ్ళిన అధికారులకు ఈ సందర్భంగా శాలువతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ సి ,అస్పరి,మండలంకు, టీ ఏ , సిఓ లు గోనెగండ్ల మండలం కు బదిలిపై వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఏ లు, రాజు,శివకుమార్, అజరత్ ఆలి,,ఫీల్డ్ అసిస్టెంట్లు,శివ, జగన్, ఈరన్న, గణేష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి

# కాటప్పగారి రామలింగారెడ్డి



**బుక్కరాయసముద్రం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా పరిపాలన కొనసాగిస్తుందని, ఆ స్వామి వారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఈ సందర్భంగా ఆయన ప్రార్థించారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో వేదపండితులు ఆలయ మర్యాదలతో ఆశీర్వచనం అందజేశారు.

## దేవస్థానం కాలనీలో నీళ్లు రాకుండా డమ్మీ కొట్టిన వైనం

**మహానంది ఏప్రిల్ 02 సూర్య న్యూస్** మహానంది దేవస్థానం కాలనీలో మంచినీళ్ల పైపులైను డ్రైనేజీలో ఉండడం వలన తాగడానికి కూడా మురికినీరుగా వస్తుందని దేవస్థానం కాలనీవాసులు తెలిపారు. గత 20 రోజుల నుంచి పేపరు కు వేస్తున్న స్పందించని అధికారులు సోమవారం రోజు ఉదయం వచ్చి మళ్లీ ఆ పైపుకు నీళ్లు రాకుండా డమ్మీ కొట్టిన వైనం స్నానం చేయాలన్న స్కూలుకు వెళ్లే పిల్లలను రెడీ చేయాలన్న మంచినీళ్లు రావట్లేదని దేవస్థానం కాలనీవాసులు తెలిపారు. అధికారులు స్పందించి కొత్త లైన్ వేసేంతవరకైనా గానీ డమ్మి తీసేసి నీళ్లు వచ్చే విధంగా చేయాలని దేవస్థానం కాలనీవాసులు వాపోతున్నారు. డ్రైనేజీ కాలువలో ఉన్న పైప్లైన్ కు డమ్మి తీసి నీళ్లు వచ్చే విధంగా చేయాలని దేవస్థానం కాలనీవాసులు తెలిపారు.






## టిపిఓ పద్మా...

# నీ వాటా ఎంత అమ్మ..?

**మార్ట్ గేజ్ లేకుండా రోడ్ వైండింగ్ ఆక్రమణ..!**

**విశాఖపట్నం/పెందుర్తి ఏప్రిల్ 02 సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్97వ వార్డు, సచివాలయం సంఖ్య 497 సుజాతనగర్ బిఆర్టిసి రోడ్డు ఆనుకొని 25 అడుగులు యదయచ్చుగా రోడ్డు ఆక్రమణలు జరిగిన టౌన్ ప్లానింగ్ ఏసిపి టిపిఓ టిపిబిఓ నిర్లక్ష్యంగా ఉన్నారు భావన యజమానునీ దగ్గర నుంచి లక్షల రూపాయలు ముడుపులు తీసుకున్నారని స్థానికలు మండిపడుతున్నారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలను జీవీఎంసీ జోనెట్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమగ్నం అవుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు రోడ్డు వైండింగ్ ఆక్రమించి నిర్మాణం, జరిగిన ఈ నిర్మాణానికి మార్ట్ గేజ్ చేయకుండానే నిర్మాణాన్ని పూర్తిచేశారు మార్టికేసి లేనప్పుడు రేపు టిడిఆర్ ఇవ్వవలసిన అవసరత ప్రభుత్వంపై ఉంటుందని అధికారులకు తెలియదా ఈ నిర్మాణంపై పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు సహకరించారు అక్రమ నిర్మాణాలకు ఏసీపి నుండి కింద స్థాయి సిబ్బంది వరకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నారు విజిలెన్స్,ఏసీబీ అధికారులు జోనెట్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఆరాధిసి వెలుగులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు నిఘావర్గాలని కోరుతున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ 25 అడుగుల రోడ్డు వైన్డింగ్ ఆక్రమించి నిర్మాణం చేసిన నిర్మాణం పై చర్యలు తీసుకొని సహకరించిన టిపిఓ పద్మా పై విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.





## దేవనకొండ మండలాన్ని

# కరువు మండలంగా ప్రకటించాలి

**: తెదేపా నాయకులు**

**దేవనకొండ ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** దేవనకొండ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కి టిడిపి నాయకులు బడి గింజల రంగన్న,ఆకుల వీరేష్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగ, ఉల్లిసాగు మిరప పంట సాగు చేస్తున్నారు తక్కువ వర్షాభావ పరిస్థితుల్లో పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయి వివిధ తెగుళ్ల బారినపడి ఎకరాకు 2.3 క్వింటాలు కూడా రాక పంట పూర్తిగా దెబ్బ తిన్నది అని దానిద్వారా రైతులు చాలా నష్టపోయారు అని జిల్లా అధికారులు మరియు మండల వ్యవసాయ శాఖ మరోసారి పునఃపరిశీలన చేసి మండలం రైతులకు నష్టం జరగకుండా అధికారులతో చర్చించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐ టిడిపి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# విరాళం అందజేస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు బండి

**రాయదుర్గం ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండికిష్టప్ప ముస్లిం సోదరుడు పైగేరికి చెందిన విశ్రాంతి హమాలి మహబూబ్ సాబ్ కుమార్తె వివాహానికి విరాళం వితరణ చేశారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని వాల్మీకి సంఘం అధ్యక్షుల వారి స్వగృహంలో ఆ సేవాసమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులు అజయ్ టైలర్ రఘు, ఆర్మీ విశ్రాంతి ఉద్యోగి వాల్మీకి జోగప్ప లతో కలిసి విరాళం అందజేశారు. వాల్మీకి సంఘం అధ్యక్షులు, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సంఘం గౌరవ అధ్యక్షులైన బండి నిరుపేద విశ్రాంతి హమాలైన మహబూబ్ సాబ్ కుమార్తె మెహర్ జ్ తేజ్ వివాహానికి రూ. 5100 లు విరాళం అందజేశారు. విరాళం అందుకున్న ముస్లిం దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించినందుకు వాల్మీకి సంఘం అధ్యక్షులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కష్టపడి సంపాదించిన సోములో ఇతరులకు సహాయ సహకారాలు అందించి కుల మత రాజకీయాల కతీతంగా ఆయా సామాజిక వర్గాల్లో నిరుపేదలైన వారు ఆశించి ఆర్థిక సహాయం కోరితే కాదనకుండా సహాయం చేసే వ్యక్తిత్వం ఉన్న వ్యక్తిగా విరాళం అందుకున్న వారు వాల్మీకి సంఘం అధ్యక్షుడు బండిని కొనియాడారు. తాము వాల్మీకి సంఘం అధ్యక్షులను సంప్రదించి తమ కుమార్తె వివాహం కు ఆర్థిక సహాయం అందించాలని కోరిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందించడం తమకెంతో ఆనందంగా ఉందని వారు వాల్మీకి సంఘం అధ్యక్షులు బండిని అభినందించారు.



# అశోక్ కు అరుదైన గౌరవం

**పశుసంవర్ధక శాఖ ఉగాది ఉత్తమ అవార్డు 2025**



**రాయదుర్గం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** గుమ్మఘట్ట మండలం పశు సంవర్ధక శాఖ ఉగాది ఉత్తమ అవార్డ గోపాలమిత్ర డైరెక్టర్ డాక్టర్ దామోదర్ నాయుడు చేత కే అశోక్ అవార్డు అందుకోవడం హర్షించదగ్గ విషయం మండల పరిధిలోని అయా గ్రామాలలో కష్టపడి గోపాల మిత్ర గా పనిచేస్తున్న కె అశోక్ ను ఘనంగా సన్మానించారు అనేక సేవలు అందిస్తూ, సమాజసేవలో తమదైనా ముద్ర వేసుకొని అందరికి అందుబాటులో ఉంటూ విలువైన సేవలు అందిస్తున్నారు అందులో భాగంగా బుధవారం రోజు విజయవాడలోని ఈ అవార్డు ను అందుకున్న సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు

# టిడిపి పార్టీ కార్యక్రమంలో గ్రీవెన్స్ సెల్



**కొవ్వూరు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** కొవ్వూరు లో ఉన్న పార్టీ కార్యాలయం నందు నియోజవర్గ ప్రజల నుంచి వారి సమస్యల పరిష్కారం దిశగా గ్రీవెన్స్ సెల్ ని బుధవారం నాడు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా కొవ్వూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ మెంబర్స్ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి , కంటమణి రామకృష్ణ , మద్దిపట్ల శివరామకృష్ణ , చిన్ని మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన,ప్రజా సంఘం(డీ.జీ.పీ)

# రాష్ట్ర అధ్యక్షులుగా చాకలి గంగరాజు

**చిలమత్తూరు ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** రాష్ట్ర దళిత, గిరిజన, ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా చిలమత్తూరు మండలం కొత్త సామలపల్లి గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబం కు చెందిన చాకలి గంగరాజు ను రాష్ట్ర అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగిందని దళిత, గిరిజన ప్రజా సంఘం వ్యవస్థాపకులు రాకెట్ల చందు నాయక్ బుధవారం పత్రిక సమావేశంలో అధికారకంగా తెలిపారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డి.జి.పి సంఘ నిర్మాణం చేస్తూ సమాజంలో జరుగుతున్న అసమానతలను రూపుమాపే విధంగా పోరాటాలు చేయాలని మన పోరాటంలో ఎలాంటి పక్షవాతం చూపించకుండా సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడుతూ మహనీయులు చూపించినటువంటి మార్గంలో నడవాలని రాష్ట్రవ్యాప్తంగా సంఘ నిర్మాణానికి బలోపేతం చేయాలని కోరారు రాష్ట్ర అధ్యక్షులుగా సత్య సాయి జిల్లా నుంచి చాకలి నాగరాజుని ఏకంగా ఎన్నుకొని కమిటీ తీర్మానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కూటమి సంఘ నిర్మాణకులు భారతీయ భీమ్ వ్యవస్థాపకులు జై భీమ్ రామాంజనేయులు భారతీయ భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పామిడి సాకే ఓబులేసు డీజీపీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలలాపురం పోతలయ్య హిందూపురం నియోజకవర్గం అధ్యక్షులు గుడిబండ వేణుగోపాల్. చిలమత్తూరు మండల అధ్యక్షులు సోమశేఖర్. చిలమత్తూరు మండలం ఉపాధ్యక్షులు ఉప్పర గిరీష్ కార్యకర్తలు మల్లేష్ హనుమంతు చిరంజీవి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటనను

# విజయవంతం చేద్దాం

**మండల పార్టీఅధ్యక్షుడు బెల్లంకొండ మురళి**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** నేడే చిన్నగొట్టిగల్లు మండలంలో అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచేస్తున్న, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పర్యటనను కూటమి శ్రేణులు విజయ వంతం చేయాలని చిన్నగొట్టిగల్లు మండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం అధ్యక్షుడు బెల్లంకొండ మురళి స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు గురువారం ఉదయం 08:30 నిమిషాలకు చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్నగారిగడ్డ గ్రామంలో పశువుల నీటి తొట్లు ప్రారంభానికి భూమి పూజా కార్యక్రమం. 09:30 నిమిషాలకు తొగటపల్లి గ్రామంలో %=.ా%.వాటర్ ప్లాంట్ ప్రారంభం. 10:00 గంటలకు , బొల్లినేని వారి పల్లి గ్రామంలో సి.సి రోడ్డు ప్రారంభం 11:30 నిమిషాలకు , జడ్పీ హైస్కూల్ నందు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సంద్రా మోహన్ రెడ్డి అన్న సంద్రా రెడ్డప్ప గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు తదుపరి మధ్యాహ్నం 02:00 గంటలకు చిన్నగొట్టిగల్లు మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో 50 శాతం సబ్సిడీతో మంజూరు అయిన వ్యవసాయ పనిముట్లు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని, 02.30 నిమిషాలకు రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి శ్రీ మౌలాలి గారి తల్లి మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించనున్నారు. అనంతరం 03:00 గంటలకు భాకరాపేట అటవీ శాఖ అధికారి వారి కార్యాలయం నందు ఏనుగుల దాడిలో పంట నష్టం వాటిల్లిన సుమారు 58 మంది రైతులకు నష్ట పరిహార చెక్కులు అందజేస్తారన్నారు. చిన్నగొట్టిగల్లు మండల ప్రజలు,ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు ఈ కార్యక్రమాలలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు .




## ప్రజా సమస్యలపై ఆలూరులో

# తెదేపా గ్రీవెన్స్

**- ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్)ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలను పరిష్కరించేందు కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ తన క్యాంపు కార్యాలయంలో ప్రవేశపెట్టారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలు మండలాల గ్రామాల నుండి పలువురు తమ సమస్యల నివేదికను తెలుపుతూ ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇందులో భాగంగానే ఆలూరు పట్టణంలో చిల్డ్రన్స్ పార్కును ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఇన్చార్జి వీరభద్ర గౌడ్ కు వినతి పత్రాన్ని అందించారు దీనిపై ఆయన స్పందించి ఉన్నతాధికారుల దృష్టికి చిల్డ్రన్స్ పార్క్ సమస్యను తెలిపి ,సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. ఆలూరు నియోజకవర్గం 6 మండలాల మండల కన్వీనర్లు సీనియర్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు టిడిపి కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జీలు యూనిట్ ఇన్చార్జీలు వార్డు మెంబర్లు హోదాలో ఉన్న నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ కె ఎస్ ఎస్ 60 మందికి ఇద్దరు కేఎస్ఎస్ సభ్యుడుగా చేరాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లో అశోక్ యాదవ్ తిప్పయ్య ,సుధాకర్, కూటమి నాయకులు ఐటీడీపీ, తెలుగు యువత ,టిఎన్ఎస్ఎఫ్, బివిజి టీం సభ్యులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





# చల్లగా నీడనిచ్చే పచ్చనిచెట్లు నరికివేత

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్02 సూర్య న్యూస్** జగ్గయ్యపేట పట్టణంలోని రహదారులు భవనముల శాఖ డివిజన్ కార్యాలయం వద్ద చల్లని నీడనిచ్చే పచ్చని చెట్లను కార్యాలయంకు సంబంధించిన అధికారులు కొట్టివేశారు. సుమారు 90 ఏళ్ళగా విశాలంగా, భారీఎత్తున పెరిగి నీడనిస్తున్న చెట్లను మొదులు వరకు అధికారులు నరికించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చివెళ్ళే వారు చెట్టు నీడన కొద్ది సేపు సేదతీరే వారమని తెలిపారుఇంత పెద్ద వృక్షాలను భారీచెట్ నరికి వేయడానికి మనసు ఎలా వచ్చిందంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. కార్యాలయం ఆవరణ, వెనుక ప్రదేశం కూడా వృక్షాలు పెరిగి నిడ తో ఆహ్లాదకరంగా ఉద్యానవనం లా చూడముచ్చటగా ఉండంటున్నారు. చెట్లు పెంచడం రాదు కానీ, నరికి వేయడానికి ఆలోచనలు ఎలా వస్తున్నాయో అంటూ సామాజిక స్పృహ కలిగిన సమాజహిత ప్రేరణ కలిగి యువకులు,సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు నరికి వేయించదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని పర్యావరణ అభిమానులు కోరుతున్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ తో కలిసి ఆర్డీఓలు, మండల తాసిల్దారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూములు, రీ సర్వే, 22ఏ, జాతీయ రహదారుల భూ సేకరణ తదితర రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతతో పరిష్కరించాలన్నారు. ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించి కొత్తగా వస్తున్న అసైన్మెంట్ పై ఉత్తమ విఆర్ఓలు, సర్వేయర్లు, సంబంధిత సిబ్బందితో జిల్లా, మండల స్థాయిలో వర్క్ షాప్స్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ప్రాజెక్ట్స్ లకు సంబంధించి పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అదే విధంగా నేషనల్ హైవే, రైల్వేకు సంబంధించి పెండింగ్ లో భూ సేకరణ



అంశాలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రానున్న రోజుల్లో లింక్ రికార్డులు కంప్యూటరీకరణ చేసే అవకాశం ఉందని అందుకు జిల్లా, మండల స్థాయిలోని అన్ని రికార్డు రూమ్లలో సిసి కెమెరాలు ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రధాన కూడళ్లలో చలువ పందిళ్లు, త్రాగు నీరు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో త్రాగునీటికి ఇబ్బందికి లేకుండా చూడాలన్నారు. జిల్లాలో నిర్వహించే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ కూడా ఈ-ఆఫీసులోనే జరిగేలా చూడాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి చేసేందుకు ఇరిగేషన్, ఆర్ అండ్ బీ అధికారులను అనుసంధానం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కుసుమ్, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న స్థల సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ మండల తహశీల్దార్లను ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పౌర సేవలను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ రాము నాయక్, ఎఓ రవి కుమార్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

---

### రాయనపాడులో ధాన్యం

## కొనుగోళ్లకు శ్రీకారం

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు**



**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** విజయవాడ రూరల్ మండలం రాయనపాడు గ్రామంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమయ్యారు. అనంతరం వారి సమస్యలపై ఆరా తీశారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ సాధారణ రకం ధాన్యానికి 100 కిలోలకు రూ.2,300లు, 75 కిలోలకు రూ.1,725లు, గ్రేడ్ 'ఎ' రకం ధాన్యానికి 100 కిలోలకు రూ.2,320లు, 75 కిలోలకు రూ.1,740లు ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులకు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలోనే సొమ్ము చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలన్నారు. అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కార్యకర్తలకు భరోసా కల్పించిన

## చెన్నకేశవరెడ్డి




**పామిడి ఏప్రిల్ 02 సూర్య న్యూస్** మండల పరిధిలోదుబ్బసాని పల్లి గ్రామంలో ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సుంకన్న వెన్నెముక ఆపరేషన్ చేయించుకుని సొంత గ్రామానికి వచ్చారు విషయం తెలుసుకున్న జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ కత్రిమల చెన్నకేశవరెడ్డి సుంకన్న ఆరోగ్య పరిస్థితి అధైర్య పడకు నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ రెడ్డి, ధనుంజయ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పరామర్శించారు.

### నన్నయ యూనివర్సిటీలో పెద్దలను...

## గౌరవించలేని విద్య వ్యర్థం

**విద్యార్థులతో వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ**

**తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 02సూర్య న్యూస్:** తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని, పెద్దలను గౌరవించకుండా ఎంత ఉన్నత చదువులు చదివి అది వ్యర్థమే



అని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. బుధవారం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లలో ప్రిన్సిపాల్ కార్యలయాలను, విభాగాలను, క్లాస్ రూమ్స్ ను, ల్యాబ్స్ ను వీసీ పరిశీలించారు. యూనివర్సిటీలోని టీచింగ్, నాన్ టీచింగ్ మరియు విద్యార్థుల హాజరు వివరాలు పరిశీలించారు. క్లాస్ రూమ్స్ ను పరిశీలించి విద్యార్థులతో మమేకం అయ్యారు. తాను వీసీ ా గా కాకుండా అమ్మలాగ చెబుతున్నానని, వర్క్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ చక్కగా చదువుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ప్రభావంతో తల్లిదండ్రులు, గురువుల మీద జోక్స్ వేయడం, వారి మాటను లెక్కచేయకుండా ప్రవర్తించడం నన్నయ యూనివర్సిటీ విద్యార్థులకు తగదని చెప్పారు. మీ భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించే తల్లిదండ్రులను ప్రేమించాలని, వారి మాటకు విధేయత చూపించాలని హితవు పలికారు. మేము ఉన్నత చదువులు చదువుతున్నాం, మాకు టెక్నాలజీ తెలుసు మా పెద్దవాళ్ళకు ఏమి తెలియదు అనే చులకన భావం, పెద్దల మాటను గౌరవించకపోవడం మూరు?ల లక్షణం అన్నారు. అటువంటి వారు ఎంత గొప్ప చదువు చదివిని అది వ్యర్థమే అన్నారు. యూనివర్సిటీలో సీనియర్, జూనియర్ అనే భావనతో ఎవరైన ర్యాంగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని, అందరూ సహోదర భావంతో చక్కని వాతావరణంలో ఒకే కుటుంబంగా మెలగాలన్నారు. విశ్వవిద్యాలయంలోని అధ్యాపక సిబ్బంది కూడా విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని, ముఖ్యంగా పరీక్షల సమయంలో తల్లిదండ్రులుగా గురువులు ఆదరించాలని సూచించారు.

## ప్రజా సమస్య పరిష్కారం ప్రజా దర్బార్

**ప్రజాదర్బార్ లో ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** నియోజకవర్గంలో ప్రజలు వారి సమస్యలను నేరుగా తమ దృష్టికి తేవాలని సమస్య పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని





కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో వద్ద ఈరోజు ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వములో ప్రజా సమస్యలకే పెద్దపీట వేస్తున్నామని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నిరభ్యంతరంగా వారి సమస్యలను తెలపవచ్చని తక్షణమే చర్యలకు ఆదేశాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, సమస్యలు పరిష్కారం వెంటనే జరుగుతుందని తెలిపారు. సమస్యలు పరిష్కరించడంతో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఈ ప్రజా దర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజల వచ్చి సమస్యలపై వినతలు అందజేశారని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, చిలువూరి సతీష్ రాజు,మెర్ల గోపాలం, కాస సాగర్, సాధనల శ్రీను, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### పెంచిన విద్యుత్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం

## వెనక్కి తీసుకోవాలి

**డోర్ పోస్టర్లను ఆవిష్కరించిన సీపీఎం**

**జగ్గయ్యపేట ఏప్రిల్ 02 సూర్య న్యూస్ :** సిపిఎం రాష్ట్ర కమిటీ ముద్రించిన" మా ఇంటికి స్మార్ట్ మీటర్లు వద్దు- పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి " డోర్ పోస్టర్ను వత్సవాయి




కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్సిహెచ్ శ్రీనివాస్, కె కళ్యాణ్ లు మాట్లాడుతూ గత ప్రభుత్వం అనుసరించిన విధానాల్ని ఈప్ర భుత్వం కూడా అనుసరిస్తుందని విమర్శించారు. ప్రజలపై ట్రూ ఆఫ్ మరియు సర్దుబాటు చార్జీల పేరుతో 15 వేల 485 కోట్లు కూటమి ప్రభుత్వం భారవేసిందని మండిపడ్డారు. ఎలాంటి విచారణ లేకుండా, ప్రజాభిప్రాయం స్వీకరించకుండా భారాలు మోపటం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మార్ట్ మీటర్ల పేరుతో మరో కొత్త భారం వినియోగదారుల నెత్తిన పడనుందని హెచ్చరించారు. అందుకే స్మార్ట్ మీటర్లు బిగించవద్దని ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బి రాము జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు మండల కమిటీ సభ్యులు టి.రమేష్ కే.కొండయ్య,పటేల్,రవి,రామచంద్రారావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మారెమ్మ అవ్వ దేవర కు హాజరైన రాష్ట్ర కార్యదర్శి

## తెర్నేకల్ సురేందర్ రెడ్డి

**దేవనకొండ ఏప్రిల్ 02సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గుమ్మారాళ్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ అవ్వ దేవరకు ఎరుకల మహా దేవి కుమారులు



ఎరుకుల రామాంజినేయులు ఎరుకుల మారేష్ (ఆర్మీ) ఆహ్వానం మేరకు గుమ్మారాళ్ల గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మారెమ్మ అవ్వ దేవరకు ముఖ్య అతిథిగా హాజరైన వైస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరై శ్రీ మారెమ్మ అవ్వను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిట్టు,తువ్వదొడ్డి మోహన్ రెడ్డి, మద్దిలేటి రెడ్డి, సర్పంచ్ అరుణ్ కుమార్, అలిగేరి వెంకటరెడ్డి, రామ్ రెడ్డి,అశోక్ రెడ్డి, రాజేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరన్న, మనోహర్ రెడ్డి, కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం

## అర్హులందరికీ మంజూరు:ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం( సిటీ) ఏప్రిల్ 02సూర్య న్యూస్:** అర్హులందరికీ కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం కసరత్తులు ప్రారంభించిందని, అందుకు గత కొన్ని రోజులుగా



లబ్దిదారుల ఎంపిక చేపట్టిందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గతంలో వైకాపా వింత నిర్ణయాలు నిబంధనల కారణంగా అర్హులైనా రేషన్ కార్డులు లేకపోవడంతో అనేక మంది ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను పొందలేకపోయారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన లోటుపాట్లను వెలికితీసి అర్హులైన లబ్దిదారులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని నిర్ణయించిందని, సమగ్రంగా పరిశీలించిన తర్వాత మాత్రమే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులను కూడా పూర్తిగా మార్చేయాలని నిర్ణయించిందని, ఇప్పటి వరకూ ఉన్న రేషన్ కార్డుల స్థానంలో కొత్త రేషన్ కార్డుల సైజును కూడా తగ్గించనుందని పేర్కొన్నారు. ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నారని, ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ ప్రక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు అధికార యంత్రాంగా చర్యలు చేపట్టిందన్నారు. కాగా కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యులను చేర్చడంతో పాటు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇవ్వనున్నారని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని, గత ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు.

### జీనంవాండ్లపల్లి వద్ద ఘనంగా...

## ఉట్ల పరుష మహోత్సవం

**గోరంట్ల ఏప్రిల్ 02సూర్య న్యూస్** మండలంలోని జీనం వాండ్ల పల్లి వద్ద వెలసిన శ్రీ మారెమ్మ దేవాలయం ఎదుట ప్రతి ఏడాది ఉగాది పండుగ సందర్భంగా ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఉట్ల పరుష మహోత్సవం ను బుధవారం జీనం వాండ్ల పల్లి గ్రామస్థుల



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు, యువకులు తిలకించేందుకు తరలి వచ్చారు,అలాగే మారెమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలునిర్వహించారు,అలాగే ఉట్లు మాను ఎక్కేందుకు యువకులు పోటీ పడగా మధు అను యువకుడు ఉట్ల మాను పైకి ఎక్కి ఉట్టి కొట్టాడు,దీంతో ఘనంగా ఉట్ల పరుష మహోత్సవం ప్రశాంతంగా ముగిసింది,అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.


---

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి...

## మొదటి ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సూరెడ్డి శివకుమార్

**మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం**

**తూర్పుగోదావరి /సీతానగరం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజవర్గం సీతానగరం మండల పరిధిలో వంగలపూడి గ్రామానికి చెందిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి ప్రధాన కార్యదర్శి గా డాక్టర్ సూరెడ్డి శివకుమార్ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అలాగే ఆంధ్ర ప్రదేశ్ మాజీ సైనికుల చరిత్రలో మొట్ట మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర స్థాయి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవాడలోని స్వాతంత్ర్య సమరయోధుల బిల్డింగ్ నందు రాష్ట్ర అడహక్ కమిటీ కన్వీనర్ కె గోవిందరావు సూచనల మేరకు గౌరవాధ్యక్షులు అన్నే రామారావు సమక్షంలో జరపబడింది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘానికి మొదటి రాష్ట్ర అధ్యక్షులుగా తాండ్ర సాంబశివరావు (బాపట్ల), వైస్ ప్రెసిడెంట్ గా పట్నం విశ్వేశ్వర రావు(అనంతపురం), జాయింట్ సెక్రటరీ గా ఇళ్లా మన్మథ రావు(శ్రీకాకుళం) మరియు ట్రెజరర్ గా కే ఉమామహేశ్వర రావు (విజయవాడ) లు ప్రమాణం చేశారు. ఇక నుండీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికుల సమస్యలపై పోరాడటానికి మరియు మాజీ సైనికుల కు అందవలసిన సంక్షేమాన్ని అందేవిధంగా సరైన చర్యలు తీసుకోవటానికి నూతన రాష్ట్ర కమిటీ సిద్ధంగా ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్ర స్థాయిలో ఎన్నికల ద్వారా పటిష్టమైన






కమిటీ ఏర్పాటు కోసం అనుభవజ్ఞులు, మేధావులు మరియు సీనియర్ మాజీ సైనికులు పడ్డ శ్రమను వృధాగా పోనీయమని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో స్థానికంగా ఉన్న అన్ని అసోసియేషన్ లను బలోపేతం చేసుకుంటూ అటు ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు ఇటు మాజీ సైనికుల కు వారధిగా కూడా పని చేస్తూ ప్రతి విషయంలోనూ మాజీ సైనికుల కుటుంబ సభ్యులకు అండగా ఉంటాము అని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అడహక్ కమిటీ కన్వీనర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన కె గోవిందరావు సహా సీనియర్ సభ్యులు అందరికీ అధ్యక్షులు తాండ్ర ఆధ్వర్యంలో ధన్యవాదాల తీర్మానం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాలను అందించారు. కార్పొరేషన్ ఏర్పాటు కు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు రాష్ట్ర మంత్రి వర్యులు లోకేష్ బాబు లకు నూతన కమిటీ ధన్యవాదాలు తెలియ జేసి, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో మమేకమై పని చేయుటకు సిద్ధంగా ఉంటాము అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. నూతన కమిటీ సభ్యులను పలు జిల్లాల మాజీ సైనికులు ఘనంగా సన్మానించారు. అంతిమంగా జాతీయ గీతాన్ని ఆలపించి భారత మాతకు జేజేలు పలికారు.

సూర్య



## దేగులహాల్ గ్రామంలో

# ఫ్యాక్షన్ ఘర్షణ

**ఓ మహిళ కు తీవ్ర గాయాలు**

**ఎనిమిది మందిపై పోలీస్ కేసు నమోదు చేసిన పోలీసులు**

**పరిస్థితిని పరిశీలించిన ఆలూరు సీఐ**

**చిప్పగిరి ఏప్రిల్ 02 సూర్య న్యూస్** మండలంలో ఫ్యాక్షన్ గొడవల్లో సమస్యాత్మక గ్రామమైన దేగులహాల్ గ్రామంలో మంగళవారం రాత్రి తీవ్ర ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుని మహిళకు తీవ్ర గాయాలై ఆసుపత్రి పాలైన సంఘటన చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి తెల్లబండ్ల సోమక్కపై, అదే గ్రామానికి చెందిన మీసాల పోతప్ప, మీసాల రామాంజనేయులు, నాగమ్మ, ఓలమ్మ, జయరాముడు, అంపయ్య, పోతప్ప, రామక్క లు దాడి చేసినట్లు సోమక్క చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈమెకు తీవ్ర గాయాలు కావడంతో గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆదేశాల మేరకు ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం దేగులహాల్ గ్రామానికి చేరుకొని ఘర్షణకు గల కారణాలను తెలుసుకున్నారు. గ్రామంలో వర్గ విభేదాలతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పు అని సిఐ హెచ్చరించారు. ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం దేగులహాల్ గ్రామం, ఒకప్పుడు ఫ్యాక్షన్ కు నిలయంగా ఉండి, ప్రస్తుతం ప్రశాంత వాతావరణంలో దేగులహాల్ ఉండగా, ఈ గొడవ ఫ్యాక్షన్ ఘర్షణకు ఆజ్యం పోసినట్లు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఫ్యాక్షన్ గ్రామమైన దేగులపాడు పై ప్రత్యేక చర్యలు తీసుకొని విచారణ జరిపి గొడవలు అల్లర్లు జరగకుండా, ఫ్రాక్షన్ చెల్లరేగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## రామగిరి మండలంలో ఇప్పటివరకు

# ఫ్యాక్షన్ హత్యలు లేవు

**అనుకోకుండా జరిగిన సంఘటనను ఫ్యాక్షన్ గా చిత్రీకరిస్తున్నారు**

**తోపుదుర్తిపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**

**అనంతపురం** : రామగిరి మండలంలో ఇప్పటివరకు ఎక్కడా ఫ్యాక్షన్ హత్యలు జరగలేదని.. కానీ అనుకోకుండా జరిగిన ఒక సంఘటనను ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరించే ప్రయ త్నం చేస్తున్నారంటూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో ఇవాళ ప్రజా దర్బార్– కార్యకర్తలు, ప్రజల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 40 అర్జీలు రాగా వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. ఇందులో ముఖ్యంగా భూ సమస్యలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, ఉద్యోగుల సమస్యలు, ఫించన్లు, రోడ్డు సౌకర్యం, మన్నీల ఎస్సీ కాలనీలో త్రాగునీటి కోసం బోరు వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. వీటన్నింటినీ త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే సునీత హామీ ఇచ్చారు. గ్రామంలో నాయకులు ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడంలో చొరవ తీసుకోవాలన్నారు. మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే కచ్చితంగా వాటిని పరిష్కరిస్తామన్నారు. ప్రజల ఇబ్బందులను ఎప్పటికప్పుడు అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూడాలన్నారు. అలాగే కుటుంబ సాధికార సారథిలో ప్రతి ఒక్కరు ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో 83 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి.. జిల్లాలో రెండవ స్థానంలో నిలిచినట్టు చెప్పారు. ఇప్పటికే 73 వేల సభ్యత్వాల కార్డులు వచ్చాయని.. వాటిని శ్రీరామనవమి లోపుగా అందరికీ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు అంజనప్ప నుంచి ఎమ్మెల్యే సునీత సభ్యత్వం కార్డును తీసుకున్నారు. ఇప్పటివరకు ఎనిమిది మంది మరణించగా వారికి ఇన్సూరెన్స్ వచ్చిందని తెలియజేశారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వస్తాయని... గత వైసిపి ప్రభుత్వం తొలగించిన వాటిని పునరుద్ధరిస్తామని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు ఎనిమిది మంది ఎంపీటీసీలు ఉండి కూడా ఎంపీపీ గెలుచుకోలేని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి అంటూ ఎమ్మెల్యే సునీత ఫైర్ అయ్యారు. మీ పార్టీ వారు మీ వైపు ఉంటే ఎందుకు వారిని క్యాంపులకు తరలించారో చెప్పాలన్నారు. రాప్తాడు నియోజకవర్గం వైసీపీలోకి మరో నేత వచ్చాడు అన్న కంగారుతో జగన్ రెడ్డి దృష్టిలో పడాలనే ఉద్దేశంతో లేనిపోని రచ్చ చేస్తున్నాడంటూ ప్రకాష్ రెడ్డిపై మండిపడ్డారు. మాకు ఎంపీపీ గెలవాలన్న ఉద్దేశం ఉండి ఉంటే నువ్వు ఆపలేవన్నారు. ఎన్నికల సమయంలోనే తమను పోటీ చేయవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని.. లేని పక్షంలో 6మండలాల్లో ఎంపీపీలు మా పార్టీ వారే ఉండేవారని సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లిలో జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందని.. అయితే అది ఫ్యాక్షన్ హత్యగా చిత్రీకరిస్తున్నారని మండి పడ్డారు. అసలు రామగిరి మండలంలో ఫ్రాక్షన్ అన్నదే లేదన్నారు. లింగమయ్య ఇంటి పేరును మార్చి కురుబ లింగమయ్య అంటూ కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు మాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించారని.. వారి సమస్యల పరిష్కారంలో తాము బిజీగా ఉన్నామన్నారు. మేము అనుకుంటే నియోజక వర్గంలోనే కాదు జిల్లాలో కూడా అడుగు పెట్టలేవని ఎమ్మెల్యే సునీత హెచ్చరించారు..

## జిల్లాలో పారదర్శకంగా

# కానిస్టేబుళ్ల బదిలీలు

**కౌన్సెలింగ్ నిర్వహించి 89 మంది కానిస్టేబుళ్లను బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం** : జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాల యంలోని తన ఛేంబర్లో 89 మంది కానిస్టే బుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలి చారు. ముందుగా. ఒకే చోట ఐదేళ్లు పూ ర్తి చేసుకున్న సీని యార్టీ జాబితాను ప్రొ జెక్టర్ పై ప్రదర్శింప జేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. గతంలో పని చేసిన పోలీసు స్టేషన్ల వివరాలు కల్గిన ప్రతిని కూడా అందజేశారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు సిబ్బందికి ఎస్పీ స్పష్టంగా వివరించారు. అనంతరం... సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పక్కాగా అమలు చేశారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. అదే నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గాల్లోని పోలీ సు స్టేషన్లకు అవకాశం కల్పించారు. ఇలా...89 మంది కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ అక్క డికక్కడే బదిలీ ఉత్తర్వు/ డి.ఒ ప్రతిని సిబ్బంది చేతికి అందజేయడం విశేషం. నేటివిటీ, సర్వీసు పర్టికులర్స్ నందు సందేహాలున్న వారికి అక్కడికక్కడే సంబంధిత డి.పి.ఒ సిబ్బంది చే నివృత్తి చేసి కౌన్సెలింగ్ జరిపారు.

## మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై తల్లితండ్రులలో నెలకొని ఉన్న...

# అపోహలు తొలగాలి : జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**కృష్ణా /మచిలీపట్నం బ్యూరో ఏప్రిల్ 02సూర్య న్యూస్:** మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో నెలకొన్న అపోహలను అవగాహన ద్వారా తొలగించి, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం పెడన నియోజకవర్గం లోని కృత్తివెన్ను మండలంలోని చిన్న పాండ్రాక, కెవిఆర్ నగర్, బంటుమిల్లి మండలంలోని తుమ్మిడి, ఆర్జావాని గూడెం, కామాక్షి పురం గ్రామాల్లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఒకే పాఠశాలలో 60 మంది పిల్లలు కనుక చదువుతూ ఉంటే ఆ పాఠశాలను మోడల్ ప్రాథమిక పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు.ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలలో కేవలం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉంటున్నారని, వారిలో ఒక ఉపాధ్యాయుడు ఒకటి రెండు తరగతులకు, రెండో ఉపాధ్యాయుడు మూడు నాలుగు ఐదు తరగతులకు విద్యార్థులకుచదువుతున్నారన్నారు. మూడు, నాలుగు,5 తరగతి విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు రెండేసి గంటల చొప్పున మాత్రమే చదువు చెప్పగలుగుతున్నారని, అదే కనుక మోడల్ ప్రాథమిక పాఠశాలకు ఆ విద్యార్థులు



వెళ్లగలిగితే అక్కడ ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు చదువు చెప్పే అవకాశం ఉందన్నారు. తద్వారా విద్యార్థులకు చదువులో గట్టి పునాది ఏర్పడుతుందన్నారు. పునాది సరిగా లేకపోతే ఉన్నత తరగతులకు వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులు పడతారన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి మంచి జరిగేలా తల్లిదండ్రులు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒకటి రెండు తరగతులు అదే పాఠశాలలో కొనసాగుతాయన్నారు. తుది నిర్ణయం వారిదేనని స్పష్టం చేస్తూ వారు వద్దనుకుంటే తరగతులు యధావిధిగా కొనసా



గుతాయన్నారు. పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడాలంటే మెరుగైన విద్య చాలా అవసరం ఉందని, అందుకోసం ప్రభుత్వం ముఖ్యంగా ఆలోచించి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనే తలంపుతో మార్పులు చేయాలని తలంచిందన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డి ఈ ఓ పివిజే రామారావు, ఎంఈఓ బాల త్రిపుర సుందరి, వి ద్యార్థులను తల్లిదండ్రులు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీవోగా గౌరీ బాయ్ బాధ్యతలు

**బాధ్యతలను చేపట్టిన ఏపీఓ**

**రుద్రవరం ఏప్రిల్ 02 సూర్య న్యూస్** జాతీయ ఉపాధి హామీ పథకం మండల ఏపీఓగా గౌరీ భాయ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రతాప్ బనగానపల్లె మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జూపాడు బంగ్లా మండల ఏపీఓ గౌరీ బాయ్ నీ సంబంధిత శాఖ ఉన్నతాధి కారులు బదిలీ చేయడంతో ఆమె బాధ్యతలు స్వీకరించారు. అలాగే సిరివెళ్ల మండలం నుంచి బదిలీపై రుద్రవరం మండలానికి నియమించడంతో కంప్యూటర్ ఆపరేటర్ ఎస్.కె హసీనా బాధ్యతలు స్వీకరించారు. టెక్నికల్ అసిస్టెంట్లు ఘన మద్దిలేటి, శ్రీకాంత్ రెడ్డి, నరసింహులు, నరసింహారెడ్డి వీరు బదిలీపై రుద్రవరం మండలానికి నియమించడంతో వారు బాధ్యతలు చేపట్టారు.



# రైతు నేస్తం కూటమి ప్రభుత్వం

**రైతులకు సబ్జిడీ పవర్ టిల్లర్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం రైతు నేస్త ప్రభుత్వమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.



రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రావులపాలెం మండలం కొమరాజులంక గ్రామానికి చెందిన రైతు జక్కంపూడి సూర్యచంద్రరావు, పొడగట్లపల్లి గ్రామానికి చెందిన రైతు కలిగినీడి వెంకటేశ్వరరావు, దేవరపల్లి గ్రామానికి చెందిన రైతు విత్తనాల సత్యవతి,మట్టా రామాంజనేయులు లకు సబ్జిడీ పై పవర్ ట్రైలర్,పవర్ రీడర్ ను అందజేసినట్లు తెలిపారు.2 లక్షల 29 వేల 5 వందల రూపాయల పవర్ టిల్లర్ కు ప్రభుత్వం ఒక లక్ష రూపాయలు సబ్సిడీతో రైతులకు పంపిణీ చేసిందన్నారు.అలాగే 76 వేల 5 వందలు రూపాయలు ఉండే పవర్ రీడర్ ను 30 వేల రూపాయల సబ్సిడీ తో రైతుకు అందించినట్టు తెలిపారు.రైతులకు అండగా ఉండేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పారు.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే రైతుల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభి రామారావు, చిలువూరు సతీష్ రాజు, వ్యవసాయశాఖ అధికారులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తుల పై పోలీసుల డేగ కన్ను

**చిన్నగొట్టిగల్లు, ఎర్ర వారిపాలెం మండలాల కవాతు**

**నిర్వహణలో ఆర్.ఎస్సై పుల్లన్న, భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర, స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్సై దస్తగిరి లు విస్తృత పర్యవేక్షణలు**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** సమాజంలో ప్రజల శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఉపేక్షించనని,అలాంటి అసాంఘిక శక్తుల పై పోలీసులు డేగ కన్నులతో పర్యవేక్షించి



ఏరి పారేస్తామని భాకరాపేట ఎస్సై రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఎస్సై రాఘవేంద్ర, ఆర్ఎస్ఐ పుల్లన్న, స్పెషల్ బ్రాంచ్ ఎ ఎస్సై దస్తగిరి లు సంయుక్తంగా చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాలెం మండలాల్లో పోలీసు కవాతులను పటిష్టం గా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గాని పట్టణ ప్రాంతాలలో గాని బెల్ట్ షాప్ నిర్వహణలు,గంజా,ఎర్రచందనం వంటి అక్రమ రవాణాలపై ఆరా తీసారు.శాంతిభద్రతలను కాపాడమే పోలీసుల ధ్యేయమన్నారు.అడవులలో వన్యప్రాణులను వేటాడడంనేరమన్నారు.వేటగాళ్లు వాడే నాటు తుపాకీలపై ఆరా తీశారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ప్రమాణ స్వీకారానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,

# కంబాల శ్రీనివాసరావు

**తూర్పుగోదావరి /గోకవరం ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** ఎమ్మెల్సీగా సోము వీర్రాజు ప్రమాణ స్వీకారానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు హాజరయ్యారు. ఇటీవలే ఎమ్మెల్యే కోటాలో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సోము వీర్రాజు ఎన్నికయ్యారు. బుధవారం అమరావతి సచివాలయంలో జరిగిన సోము వీర్రాజు ప్రమాణ స్వీకారానికి కంబాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు గోకవరం నుంచి రాజమహేంద్రవరం బయలుదేరి వెళ్లారు. అక్కడ నుంచి సోము వీర్రాజుతో కలిసి అమరావతి కాన్వాయ్ లో బయలుదేరి వెళ్లారు. అక్కడ ఆయనతో ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరం సోము వీర్రాజును కంబాల శ్రీనివాసరావు అభినందించారు. ఇటువంటి ఉన్నత పదవులు మరిన్ని పొందాలని కోరారు. కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, నాగ రమేష్, వీరాంజలి, దేశాల నరేష్, పసల గణేష్, ప్రగాఢ ప్రభా, పచ్చారి నరసింహామూర్తి, వీరాంజనేయులు, కరణం కోటేశ్వరరావు, పురుషోత్తం, సురేష్ కుమార్, మహిపాల్ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




## నవ సమాజ నిర్మాణానికి ఆధ్యాత్మిక దైవ చింతన

# ఎంతో అవసరం అలవరం

**వైభవం,రమణీయం ,కమనీయం శ్రీశైలం జగద్గురు పీఠాధిపతుల అడ్డపల్లికి మహోత్సవం**

**హొళగుంద ఏప్రిల్ 02 సూర్య న్యూస్:** సమాజంలో ప్రతి ఒక్కరూ నవసమాజ నిర్మాణానికి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని శ్రీశైలం మల్లికార్జున స్వామి పీఠాధిపతులు డాక్ట ర్ పండిత చిన్న సిద్ధ రామ శివాచార్యులు అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లార్తి గ్రామంలో గత ఐదు రోజులుగా నిర్వహించిన పురాణ ప్రవచన కార్యక్రమం ముగింపు కార్యక్ర మానికి శ్రీశైలం పీఠాధిపతులు ముఖ్య అతిథిగా ఆగమించ దంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున అడ్డపల్లకి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పురవీధుల గుండా మేళ తాళాలతో, మహిళలు కళశాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం పురాణ ప్రవచన కార్యక్రమంలో భక్తుల ను ఉద్దేశించి ఆయన ఉపదేశిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనాలని, దైవ చింతన చేసు కోవాలని ఉపదేశించారు. అనంతరం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శ్రీశైలం పీఠాధిపతులకు తులాభారాన్ని నిర్వహించి 21 వేల నగదును సమర్పించారు. ఈ



కార్యక్రమంలో పాల్తూరు మఠం పీఠాధిపతులు చెన్న వీర మహాస్వాములు, హొసళ్ళి మఠం పీఠాధిపతులు అజాత శంబులింగ శివాచార్యులు, రౌడుకుంద మఠం పీఠాధిపతులు బాలయోగి, శివయోగి శివాచార్య మహా స్వాములు మండల



ప్రజలు,వీరశైవ లింగాయతి సంఘం నాయకులు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.